



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శుక్రవారం 19 సెప్టెంబర్ 2025 : పేజీలు 11


## వికారాబాద్‌లో ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించిన రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి....

- ఈవీఎంల భద్రత విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలి
- అధికారులను ఆదేశించిన సీఈవో



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 18):** వికారాబాద్ జిల్లాలో ఈవీఎం గోడౌన్‌ను గురువారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి పరిశీలించారు. గురువారం ఉదయం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మొదటగా జిల్లా కల్లెక్టరేట్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు. పోలీస్ వారిచే గౌరవ వందనం స్వీకరించారు. మిగతా 3లో

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన బొంరాస్ పేట్ వాసులు



**బొంరాస్ పేట్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్19)** మండల కేంద్రం అభివృద్ధికై ముఖ్యమంత్రిని రేవంత్ రెడ్డిని బొంరాస్ పేట్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గురువారం నాడు హైదరాబాదు జూబ్లీహిల్స్ ముఖ్యమంత్రి నివాసంలో మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు అభివృద్ధి గురించి ఆయన దృష్టికి తీసుకెళ్లారు, అలాగే మండల కేంద్రానికి వ్యవసాయ యూనివర్సిటీ ఇప్పించాలని, గ్రామంలోని మిగిలిపోయిన సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ తదితర సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఇటి విషయంపై ఆయన సానుకూలంగా స్పందించారని ఉపాధి హామీ కౌన్సిల్ సభ్యుడు గండీడ్ నరసింహులు గౌడ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ చంద్రారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సంగయ్య పల్లి నరసింహులు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రమేష్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బేగరి రాములు, మండల శాలివాహన అధ్యక్షుడు కుమ్మరి కిష్టప్ప, పార్టీ యువ నాయకులు శేఖర్, ఉప్పరి నరేందర్, రాఘవ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## యూరియా కొరకు
# అన్న దాతల పాట్లు

- వరి, పత్తి, మొక్కజొన్న సంటలు సాగుచేసిన రైతులకు సరిపడా యూరియా దొరకక తెల్లవారుజామున్నుంచి మధ్యాహ్నం వరకు క్యూలైన్‌లు
- మాడ్గుల మండలానికి **2250** మెట్రిక్ టన్నులకు గాను ఇప్పటివరకు **1350** మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే సరఫరా
- కేంద్ర ప్రభుత్వం మండల రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలంటున్న స్థానికులు



యూరియాకై టోకెన్లతో తెల్లవారుజామున్నుంచే పడిగాపుల్లో అన్నదాతలు

**మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 18):** వానాకాలం పంటల సాగు ఆరంభమై దాదాపు మూడు నెలలు గడుస్తున్నా నేటికి యూరియా కొరకు మాడ్గుల మండల రైతులు అల్లాడుతున్నారు. మండలంలో అత్యధికంగా పత్తి, వరి, మొక్కజొన్న పంటలు సాగుచేసిన రైతులకు ఇటీవల కురిసిన వర్షాలతో యూరియా తప్పనిసరి అయింది. మండల రైతులు సాగు చేసిన ఆయా పంటలకు అనుగుణంగా 2250 మెట్రిక్ టన్నుల యూరియా అవసరముండగా ఇప్పటివర కు ప్రభుత్వం 1350 మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే సరఫరా చేయడంతో పత్తి, మొక్కజొన్న, వరి పంటలు సాగుచేసిన రైతులకు సింగిల్‌విండోతో పాటు ఆధీకృత డీలర్ షాపుల ద్వారా ఒక్కో రైతులకు ఒకటి నుండి రెండు బస్తాల యూరియా మాత్రమే అధికారులు సరఫరా చేస్తూ రైతులందరికి న్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో తాము సాగుచేసిన పంటలకు అవసరమైన యూరియా సరిపడా దొరకకపోవడంతో ఒక్కో రైతు కుటుంబంలోని భార్య, భర్తతో పాటు ఆ కుటుంబం లోని రైతులంతా యూరియా కొరకు ఆదార్‌కార్డులు, పట్టా దారు పాస్‌బుక్కుల జిరాక్స్‌లతో సింగిల్‌విండో మొదలు ఆధీకృత డీలర్ షాపుల వద్దకు పరుగులు తీస్తున్నారు. మిగతా 2లో

## గిరిజన గురుకుల పాఠశాల భవన నిర్మాణం
# వేగవంతం చేయాలి : కలెక్టర్ మను చౌదరి

- డార్మెంటరీ, తరగతి గదులు, వంటశాల, మరుగుదొడ్లు ప్రాధాన్యంగా పూర్తి చేయాలని ఆదేశం



పాఠశాలలో వంట గదిని పరిశీలిస్తున్న కలెక్టర్



వసతులని అధికారులని అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (సెప్టెంబర్, 18):** మేడ్చల్ మండలంలోని సోమవారం గ్రామంలో నిర్మాణంలో ఉన్న తెలంగాణ గిరిజన సంక్షేమ అప్గ్రేడెడ్ గురుకుల పాఠశాల-కమ్-జూనియర్ కాలేజ్ (గర్ల్స్) భవన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి సంబంధిత మిగతా 3లో

## జోరుగా ఇసుక అక్రమ రవాణా..
# ఆపేదెవరు..? అడ్డుకునేదెవరు?

- మండలంలో రెచ్చిపోతున్న మట్టి,ఇసుక మాఫియా
- ఇంద్రమ్మ ఇండ్ల పేరిట ఇసుక అక్రమ రవాణా..!





వికారాబాద్ డెస్క్,మేజర్ న్యూస్:(సెప్టెంబర్18):మండల కేంద్రంలో ఇసుక దందా జోరుగా సాగుతోంది.రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అధికారులు మిగతా 3లో

సూర్య
www.suryaa.com
శుక్రవారం
19 సెప్టెంబర్ 2025

# యూరియా కొరకు అన్న దాతల పాట్లు

మొదటిపేజీ తరువాయి...

ఈ క్రమంలో మాడ్గుల మండల కేంద్రంలోని సింగిల్‌విండో వద్ద ఈనెల 2న యూరియా కొరకు టోకెన్లు తీసుకున్న రైతులు మొదలు గురువారం టోకెన్లు పొందిన రైతులు పెద్ద ఎత్తున బారులుతీరి కనిపించారు. కాగా గురువారం సింగిల్‌విండోకు 450 బస్తాల యూరియా లోడ్ రాగా ముందుగానే టోకెన్లు పొందిన రైతులు అధికంగా ఉండడంతో దాదాపు 50శాతం మంది రైతులు యూరియా దొరకక వెనుదిరిగి వెళ్ళారు. ఇప్పటికైనా మండల రైతులకు సరిపడా యూరియాను కేంద్రం సరఫరా చేయాలని స్థానికులు కోరుతున్నారు.



మాడ్గుల సింగిల్‌విండో వద్ద యూరియా కొరకు బారులు తీరిన రైతులు

రైతులకు యూరియా సరిపడా సరఫరా కాకపోవడంతో రైతులు పనులు మానుకొని తెల్లవారుజామున్నుంచే యూరియా కొరకు క్యూలైన్లలో నిల్చుంటున్నా గాని వారికి కనీసం ఒక్క బస్తా అయినా యూరియా దొరకడం లేదు. రైతుల ఇబ్బందులు గుర్తించి కేంద్ర ప్రభుత్వం వెంటనే మండల రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయాలి.

### కేంద్రం మండల రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలి

**జర్పుల జైపాల్‌నాయక్, మాజీ ఎంపిపి - మాడ్గుల**



మాడ్గుల మండలంలో అధికంగా మెట్ట పంటలపైనే రైతులు ఆదారపడి ఉన్నారు. ప్రధానంగా పత్తి, మొక్కజొన్నతో పాటు తిండిగింజల కొరకు వరి పంటలు సాగుచేసిన

### మండలంలో ఇప్పటివరకు 1350 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేశాం

**అరుణకుమారి, ఏఓ- మాడ్గుల**



మాడ్గుల మండలంలో వరి, పత్తి, మొక్కజొన్న పంటలు సాగుచేసిన రైతుల అవసరాలకు 2250 మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సి వుండగా ఇప్పటివరకు మాడ్గుల సింగిల్‌విండో, మండలంలోని ఆధీకృత డీలర్ షాపుల ద్వారా 1350 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేశాం. మండల రైతులకు కావాల్సిన యూరియా గురించి ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు నివేదిస్తున్నాం..

### రైతుల ఇబ్బందులు గుర్తించి కేంద్రం యూరియా కొరత తీర్చాలి

**భట్టు కిషన్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు - మాడ్గుల**



వానాకాలం సీజన్‌లో పంటలు సాగుచేసిన రైతులు యూరియా కొరకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతుల అవసరాలకు సరిపడా యూరియాను సరఫరా చేయాల్సిన కేంద్రం ఉదాసీనత వల్ల తెలంగాణలోని రామగుండంలో తయారవుతున్న యూరియాను స్వరాష్ట్ర రైతులు పొందలేకపోతున్నారు. రైతుల ఇబ్బందులు గుర్తించి కేంద్ర ప్రభుత్వం తక్షణమే రైతుల అవసరాలు, పంటల సాగుకు అనుగుణంగా యూరియాను సరఫరా చేయాలి.

# శ్రీ శారద ధామం సరస్వతి విద్యాపీఠంలో సైన్స్ ఫెయిర్



గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 18) బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ శారదధామం సరస్వతి విద్యాపీఠం లో మూడు రాష్ట్రాల దక్షిణ మధ్య క్షేత్ర శిశుమందిరాల సైన్స్ ఫేర్ ను గురువారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన డి ఆర్ డి ఓ మాజీ చెర్మెన్ డాక్టర్ సతీష్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర లకు చెందిన సుమారు 350 మంది విద్యార్థిని విద్యార్థులు వైజ్ఞానిక నమూనాలను తయారు చెసి ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో విద్యాభారతి దక్షిణ మధ్య క్షేత్ర అధ్యక్షులు చామర్తి ఉమామహేశ్వరరావు , దక్షిణ మధ్య ప్రశిక్షణ ప్రముక్ రావుల సూర్యనారాయణ ప్రాంత సంఘటన కార్యదర్శి పథకమూరి శ్రీనివాస్ రావు ప్రాంత కార్యదర్శి శ్రీమతి అనగా వెంకటలక్ష్మి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఫెర్ ను సతీష్ రెడ్డి తిలకించి విద్యార్థులతో ముచ్చటించారుఈ మేరకు సతీష్ రెడ్డి మాట్లాడుతూ....శ్రీ సరస్వతి శిశుమందిర్ లో జరుగుతున్న విజ్ఞాన మేళా సైన్స్ ఫెర్ లో పాల్గొనడం సంతోషాన్ని కలిగించిందన్నారు.శిశుమందిరాలలో విలువలతో కూడిన విద్య తోపాటూ సంస్కారం కుటుంబ వ్యవస్థ క్రమశిక్షణతో కూడిన విద్యను విద్యార్థులకు బోధిస్తున్నారని తెలిపారు.విద్యార్థులు చక్కటి అన్వేషకులూ గా నిర్ణయాత్మకమైన ఆలోచనలే అన్వేషణకు దారి తీస్తాయి అందుకొరకు నిరంతరం నేటి పరిస్థితులకు అనుగుణంగా ప్రస్తుత వర్తమానంలో ఉన్న సాకేతికథను టెక్నాలజీ ని జోడించు కుంటూ ముందుకు వెళ్లాలన్నారు. ప్రస్తుతం సమాజంలోఎక్కడ ఎం జరిగిన క్షణాల్లో తెలుసుకుంటున్నాం. కాబట్టి విద్యార్థులు కూడా ప్రస్తుతం జరుగుతున్న విషయాలను తెలుసుకుంటూ నూతనత్వాని అన్వేషించాలి అని సూచించారు.విద్యార్థులు గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదిగి మన దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటాలన్నారు.మూడు రోజుల పాటు కార్యక్రమం సరస్వతి శిశుమంధీర్ పాఠశాలలో నిర్వహిస్తామని పేర్కొన్నారు. శనివారం సాయంత్రం ఈ కార్యక్రమం ముగుస్తుందని వెల్లడించారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తాం:చల్ల నరసింహారెడ్డి




జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 18):
జల్ పల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని టియుఎఫ్ఐడిసి చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం జల్ పల్లి మున్సిపల్ కార్యాలయాన్ని ఆయన, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి సందర్శించి అక్కడి సమస్యలు, అభివృద్ధి, నిధుల కొరత వంటి విషయాలపై మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్ ను అడిగి తెలుసుకున్నారు.జల్ పల్లి మున్సిపాలిటీలో ఎక్కువగా పేద ప్రజలు నివాసం ఉంటారని, ప్రధానంగా ఇక్కడ డ్రైనేజీ, రోడ్ల సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని పరిష్కరించే విధంగా ప్రభుత్వం నుండి ప్రత్యేక నిధులు కేటాయించాలని మున్సిపల్ కమిషనర్ చల్లా నరసింహారెడ్డిని కోరారు. ఈ సందర్భంగా చల్ల నరసింహారెడ్డి మాట్లాడుతూ...

మున్సిపాలిటీ అభివృద్ధికి . కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని, జల్ పల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. ప్రభుత్వం తరఫున నిధులు అందేలా తన వంతు కృషి చేస్తానని చల్ల హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, మాజీ కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ అబ్దుల్ భారీ, రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మన్న రవికుమార్, జల్ పల్లి మున్సిపాలిటీ ఐఎన్ టియుసి అధ్యక్షులు నవీన్ గౌడ్, నవాజ్, తదితరులు పాల్గొన్నారు.

# రంజిత్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కప్పాటి



రంజిత్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**కందుకూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 18):** చేవేళ్ల పార్లమెంట్ నియోజకవర్గం మాజీ సభ్యులు గడ్డం రంజిత్‌రెడ్డికి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గురువారం రంజిత్‌రెడ్డి నివాసంలో నాయకులు శాలువాతో సన్మానించి, పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...అందరు బాగుండాలని కోరుకునే వ్యక్తిత్వం,చిరునవ్వుతో పలకరించే తత్వం, కల్మషం లేని గొప్ప నాయకుడు, ఇచ్చిన మాట తప్పకుండా పేదల కోసం ఆలోచించే నాయకుడు ప్రజా సేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అందుగుల సత్యనారాయణ,ఎగ్గిడి కృష్ణ, ఉండెల బాబురావులు ఉన్నారు.

# ఏబీవీపీ నాయకుడు తండ్రి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన బొక్క నర్సింహారెడ్డి



కందుకూరు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 18):ఏబీవీపీ నాయకుడు తిక్కల మణికుమార్ తండ్రి స్వర్గస్తులయ్యారు. గురువారం మండలంలోని రాచులూరులో దశదినకర్మ కార్యక్రమంలో భాగంగా మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి పాల్గొని స్వర్గీయ తిక్కల కృష్ణ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి సంతాపం తెలిపి, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.కార్యక్రమంలో జిల్లా నాయకులు జిట్టా రాజేందర్‌రెడ్డి, పల్లె కష్ణ గౌడ్, మండల ప్రధానకార్యదర్శులు గౌర ప్రభాకర్, చిలుకల రఘునందన్,మాజీ ఉపాధ్యక్షులు భూమిరెడ్డి, రామకృష్ణ, సీనియర్ నాయకులు మేకం శ్రీకాంత్, తాళ్ల నరేందర్,సామ సురేందర్‌రెడ్డి, లింగం యాదవ్,మామిళ్ల ప్రవీణ్ ముదిరాజ్, వరుణ్, నర్సింహ, చంద్రయ్య, నర్సింహ, శ్రీనివాస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని చేపట్టిన నార్సింగి బిజెపి నాయకులు



**గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 18)**

ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలు అందరూ ఆరోగ్యంగా ఉండాలని సంకల్పంతో స్వచ్ఛత హి సేవ 17 సెప్టెంబర్ నుండి అక్టోబర్ 2 వరకు తమ ప్రాంతాలలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పిలుపునిచ్చారు. ప్రధాని ఆదేశాల మేరకు గురువారం నార్సింగ్ మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్ అంగన్వాడీ కేంద్రంలో నార్సింగి మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు మెండే నాగేష్ ఆధ్వర్యంలో పరిసరాల్లోని చెత్తాచెదారాలు తొలగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుమేరకు దేశ ప్రజలు ఆరోగ్యాంగా ఉండాలని ఒక మంచి కార్యక్రమాన్ని తలపెట్టారన్నారు. మన పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం మన కర్తవ్యంగా భావించాలని అన్నారు. ముక్యంగా అంగన్వాడీ కేంద్రాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని లేని పక్షంలో వర్షం కాలంలో వచ్చే అనేక జబ్బుల భారీనా పడే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో, దుద్దాల లక్ష్మీనారాయణ, చిక్కిరి బిక్షపతి, బుచ్చిరెడ్డి, బ్రాహ్మచారి, బి. గణేష్, ఖానాపూర్ గ్రామ బీజేపీ నాయకులు మాస్కురి వెంకటేష్, డాకూరి శివరాజ్, తలారి నరేష్, గోదా రవి యాదవ్, ఎన్ రాజేందర్, చెన్నయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్‌లో ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించిన రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి....

మొదటిపేజీ తరువాయి... అనంతరం ఆయన జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ ప్రతీక్ జైన్ , జిల్లా ఎస్పి నారాయణ రెడ్డి , అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్‌లతో కలిసి పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ సీల్ ను తెరిచారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరును తనిఖీ చేశారు. ఈవీఎంల భద్రత విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. సంబంధిత రిజిస్టర్ లను పరిశీలించి సంతకాలు చేశారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల వారితో మాట్లాడారు. బి ఎల్ ఓ ల పేర్లు ఇచ్చారా?, ఓటరు జాబితా పూర్తి అయిందా పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, డి ఆర్ ఓ మంగీ లాల్ ,ఆర్ డి ఓ వాసు చంద్ర, తహసిల్దార్ లక్ష్మి



నారాయణ ,ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు నెమత్ హాలీ, వివిధ రాజకీయ పార్టీల ప్రజాప్రతి నిధులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రాఘవేంద్ర నగర్ కాలనీలో రోడ్డుపై పొంగిపొర్లుతున్న మురుగునీరు

● చెరువులను తలపిస్తున్న ఖాళీ ప్రదేశాలు ● కాలనీవాసుల ఆవేదన



**మేడ్చల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 18):** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని రాఘవేంద్ర నగర్ కాలనీలో అండర్ డ్రైనేజీ సమస్య తీవ్రరూపం దాల్చింది. డిలైట్ కిచెన్ సమీపంలో డ్రైనేజీ మురుగునీరు పొంగిపొర్లుతూ రోడ్డుపై ప్రవహిస్తోంది. ఫలితంగా కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుం డగా, ఆ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, పాదచారులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు.

చుట్టుపక్కల ఇళ్లలో నివాసం ఉండేవారు మాట్లాడుతూ, "మురుగునీటి దుర్గంధం కారణంగా ఇంట్లోనే ఉండలేకపోతున్నాం. సాయంత్రం వేళల్లో విపరీతంగా దోమలు చేరి మాకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. చిన్న పిల్లలు, వృద్ధులు తరచూ అనారోగ్యానికి గురవుతున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు.



కాలనీవాసులు ఎన్నిసార్లు మున్సిపాలిటీకి ఫిర్యాదులు చేసినప్పటికీ స్పందన రాలేదని ఆరోపించారు. రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగు నీరు కాలనీలోని ఖాళీ ప్రదేశాల్లో చేరి చెరువుల్లా నిల్వ ఉండటంతో దుర్గంధం మరింత పెరుగుతోందని వాసులు చెబుతున్నారు.

"ఇకనైనా మున్సిపాలిటీ అధికారులు స్పందించి అండర్ డ్రైనేజీ వ్యవస్థను వెంటనే శుభ్రపరచాలని, కాలనీలోని సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని" నివాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# హామీల అమలులో కాలయాపన తగదు

## మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 18): కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో కాలయాపన తగదని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన కొడంగల్‌లో బీఆర్ఎస్ మండల నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో పాలమూర్-రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా కొడంగల్ నియోజకవర్గంలో లక్ష యాభై వేల ఎకరాలకు సాగు నీరందించేందుకు డిజైన్ చేస్తే, కేసీఆర్‌కు ఎక్కడ పేరు వస్తుందోనని ఆ పథకాన్ని పక్కకు పెట్టి కొడంగల్-నారాయణ పేట ఎత్తిపోతల పథకాన్ని తెరపైకి తెచ్చారని ఆరోపించారు. రైతులు రాత్రనక, పగలనక యూరియా కోసం ఆగ్రోస్ కేంద్రాల ముందు బారులు తీరుతున్నా.. అడిగే నాథుడే



విలేకరులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

లేరన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావోస్తున్నా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. అదే విధంగా కొడంగల్‌లో రోడ్డు విస్తరణలో ఉపాధి కోల్పోయిన చిరు వ్యాపారులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు దామోదర్‌రెడ్డి, మధుసూదన్ యాదవ్, విష్ణువర్ధన్‌రెడ్డి, శేరి నారాయణరెడ్డి, కోట్ల యాదగిరి, మధుసూదన్‌రెడ్డి, కోట్ల మహిపాల్, రమేశ్‌బాబు, నవాజ్, నర్మద కిష్టప్ప, కిష్టప్ప, భీములు, రవీంద్రచారి, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గురుకుల పాఠశాల భవన నిర్మాణం వేగవంతం చేయాలి : కలెక్టర్ మను చౌదరి

● డార్మెంటరీ, తరగతి గదులు, వంటశాల, మరుగుదొడ్లు ప్రాధాన్యంగా పూర్తి చేయాలని ఆదేశం

మొదటిపేజీ తరువాయి... అధికారులను ఆదేశించారు.
గురువారం ఆకస్మికంగా భవన నిర్మాణాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, ఇప్పటివరకు పూర్తయిన పనులు, పెండింగ్‌లో ఉన్న పనులు, పూర్తి కావడానికి అవసరమైన సమయం వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ, "విద్యార్థుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని డార్మెంటరీ, తరగతి గదులు, వంటశాల, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలను ప్రాధాన్యంగా పూర్తి చేయాలి. విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చూడాలి" అని సూచించారు.

ప్రస్తుతం బోడుప్పల్‌లో ప్రైవేట్ భవనంలో తాత్కాలికంగా నడుస్తున్న గిరిజన గురుకుల పాఠశాలను రాబోయే దసరా సెలవులలోపు కొత్త భవనానికి తరలించాలని కలెక్టర్ ఆదేశించారు. అదనంగా, భవిష్యత్తులో అవసరమయ్యే నిర్మాణాలకు సంబంధించిన ప్రతిపాదనలు వెంటనే పంపాలని అధికారులకు సూచించారు.

ఈ తనిఖీ కార్యక్రమంలో మేడ్చల్ ఎమ్మార్వో భూపాల్, ఆర్సీఓ నాగార్జున, ప్రిన్సిపాల్ మమత తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా ఇసుక అక్రమ రవాణా.. ఆపేదెవరు..? అడ్డుకునేదెవరు?

మొదటిపేజీ తరువాయి...
ఇసుక కోసం అనుమతి ఇవ్వడంతో కొందరు ఇందిరమ్మ ఇల్లు కాకుండానే ప్రైవేట్‌లో విక్రయించడానికి ఇందిరమ్మ ఇండ్ల పేరిట రెండు ట్రిప్పులు ఇసుక అనుమతి ఉంటే 10 ట్రాక్టర్లు అక్రమ ఇసుక దందా చేస్తున్నారు.యాలాల అనుబంధ గ్రామమైన గోవిందరావుపేట్ గ్రామంలో ఇసుక విక్రయదారులు తమ ట్రాక్టర్లలో ప్రభుత్వానికి పనులు చెల్లించకుండా ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వానికి పన్నులు చెల్లించకుండా అక్రమ ఇసుక దందా చేస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుక అనుమతులు ఇవ్వాలని అధికారులకు ప్రజా ప్రతినిధులు కోరడంతో ఇదే అదునుగా ఇసుక విక్రయదారులు ఇసుకకు ప్రభుత్వానికి పన్నులు చెల్లించకుండా నేరుగా ఇందిరమ్మ ఇండ్ల పేరిట ఇసుక తరలిస్తూ అక్రమదందా చేస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపించారు.అక్రమంగా ఇసుక దందా చేకుండా నిబంధనల ప్రకారంగా అధికారులు పర్యవేక్షణ చేసి అక్రమ దందాకు చెక్ పెట్టాలని పలువురు కోరుతున్నారు.అక్రమ ఇసుక దందాకు అడ్డుకట్ట వేయాలని చాలామంది ప్రజలు కోరుతున్నారు. గోవిందరావు పేట్ వాగు నుండి టీఎస్ 34 టిఏ 2610 నంబరు గల ట్రాక్టర్ తాండూరు ఎమ్మార్వో నుండి అనుమతి పొంది పాతతాండూరు వాగు నుండి అనుమతి ఉండగా గోవిందరావుపేట వాగుకు రాగా అక్కడ యాలాల పోలీసులు తనిఖీ చేయగా తాండూరు అనుమతి చూపించగా అనుమతి తప్పుగా ఉన్నందుకు యాలాల పోలీస్ స్టేషన్ తీసుకొచ్చి సీజ్ చేసినట్లు ఎస్ఐ విఠల్ రెడ్డి తెలిపారు.

# పేకాట ఆడుతున్న వ్యక్తులు అరెస్ట్, కేసు నమోదు

**బషీరాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 18)** గురువారం నాడు మధ్యాహ్నం 03 గంటల సమయంలో పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్న బషీరాబాద్ పోలీస్ వారికి మైల్వార్ గ్రామంలో పేకాట ఆడుతున్నారు అనే నమ్మదగిన సమాచారం రావడంతో, వెంటనే పోలీస్ సిబ్బంది మైల్వార్ గ్రామానికి వెళ్లి అక్కడ పేకాట ఆడుతున్న కొంతమంది వ్యక్తులు బక్కప్ప ఇంటి వద్దకు వెళ్లగా, అక్కడ అదే గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు 1) బక్కప్ప S/o గాలప్ప, 2) కందెనల్లి యాదయ్య S/o సాయప్ప, 3) గుండెపల్లి అశోక్, S/o చంద్రప్పలు కలిసి బక్కప్ప ఇంటి ముందు గల ఖాళీ స్థలములో డబ్బులు పెట్టి మూడు ముక్కలాట ఆడుతుండగా, పోలీస్ వారు వాళ్ళని పట్టుకుని, పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి డబ్బులను మరియు కార్డ్స్ నీ స్వాధీనం చేసుకుని, వారిని బషీరాబాద్ పోలీస్ స్టేషన్ నందు SHO ముందు హాజరు పరచగా, ఎస్ హెచ్ ఓ ఎస్ ఐ నుమాన్ అలీ విచారణ జరిపి కేసు నమోదు చేయడం జరిగిందని ప్రకటనలో పేర్కొన్నారు.

I Mohammad Haneef s/o MOHAMMAD YOUSUF UDDIN R/o. Keesara Dayara, M M Dist in my passport no E4626699my father name mentioned **MOHAMMAD YOUSUF** & my mother name **FATIMA BEGUM**. I state that **MOHAMMAD YOUSUF UDDIN** & **MOHAMMAD YOUSUF, MOHAMMAD FATIMA** & **FATIMA BEGUM** are one and the same

# విద్యార్థులు జీవితాంతం గుర్తుంచుకోవడానికే టీఎల్ఎం

## డిఈవో సుశీంద్ర రావు

**మహేశ్వరం, మేజర్ న్యూస్(సెప్టెంబరు 18) :** విద్యార్థులు జీవితాంతం గుర్తుంచుకోవడానికే టిఎల్ఎంమని రంగారెడ్డి జిల్లా డిఈవో సుశీందరరావు అన్నారు. గురువారం తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలోని దేవేంద్ర విద్యాలయంలో భోదనోపకరణ ప్రదర్శనకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రంగారెడ్డి జిల్లా విద్యాధికారి సుశీంద్ర రావు జ్యోతి ప్రజ్వలన చేశారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లాలోని 27 మండలాల వివిధ పాఠశాలల నుండి ఎంపిక చేయబడిన బోధనోపకరణా లను ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రంగారెడ్డి జిల్లా విద్యాధికారి సుశీంద్ర రావు మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యను బోధనోపకరణాల ద్వారా బోధించడం వలన విద్యార్థులు జీవితాంతం ఆ అంశాలను గుర్తుంచుకోనడానికి వీలుంటుందని అదేవిధంగా వారిలో సృజనాత్మకత ను పెంపొందించడంలో భవిష్యత్తులో వారిని ఉన్నత శిఖరాలకు చేరుకునే విధంగా విద్యానందించడంలో ఉపాధ్యాయులకు విద్యార్థులకు బోధనోపకరణాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని ప్రతి ఉపాధ్యాయుడు బోధనోపకరణాలను విరివిగా ఉపయోగించాలని కోరడం జరిగింది బోధనోపకరణాల ప్రదర్శనలో పాల్గొన్న ప్రతి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను జిల్లా విద్యాధికారి అభినందించడం జరిగింది. బోధనోపకరణాలను ఎక్కువగా , వినూత్నంగా రూపొందించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో




ప్రథమ బహుమతి పొందిన 10 బోధనోపకరణాలు 10 పాఠశాలలు రాష్ట్ర స్థాయి బోధనోపకరణ ప్రదర్శనలో పాల్గొనుటకు ఎంపిక చేయబడ్డాయి. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల ఎంఈఓ కస్నా నాయక్

డిసిఈబి సెక్రెటరీ అరుణ్ , బాలాపూర్ ఎంఈఓ కృష్ణయ్య తలకొండపల్లి ఎంఈఓ చంప్లా నాయక్, రాజేంద్ర నగర్ ఎంఈఓ శంకర్ నాయక్, శంషాబాద్ ఎంఈఓ లక్ష్మణ్, ఏ ఏం ఓ జయచందర్ రెడ్డి, సిఎంవో వెంకటేష్, వివిధ ఉన్నత పాఠశాలల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు న్యాయ నిర్ణేతలు పాపయ్య రిటైర్డ్ డైట్ లెక్చరర్, బాలాజీ , చంద్రశేఖర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, సుశీల, అనుపమా, ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర, జిల్లా మండల నాయకులు,వివిధ మండలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

- కార్మిక సంఘం, సీఐటీయు సంఘాల ధర్నా

కందుకూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 18): ఉపాధి హామీ కూలీలు,గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా ప్రధానకార్యదర్శి కందుకూరి జగన్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దుబ్బాక రామచందర్‌లు డిమాండ్ చేశారు. గురువారం కందుకూరు మండల కేంద్రం మండల పరిషత్ కార్యాలయం ముందు వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయు సంఘాల ఆధ్వర్యంలో సీఐటీయు మండల నాయకులు రాయికంటి శేఖర్ అధ్యక్షతన ధర్నా నిర్వహించి, ఎంపీడీవో సరితకు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... నెలల తరబడి గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్‌లో ఉన్నాయని, ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తుందని అన్నారు. ఐదు నెలల బిల్లులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని వారికి తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వారికి ప్రతి సంవత్సరం రెండు జతల బట్టలు, మాస్కులు, గ్లౌజ్‌లు, బూట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు పెద్ద ఎత్తున బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని,



దసరా పండగ ముందు కనీసం పెండింగ్ బిల్లులు విడుదల చేయాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్‌ల వేతనాలు కనీసం మూడు నెలల నుండి పెండింగ్‌లో ఉన్నప్పటికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలలో చలనం లేకపోవడం దారుణమన్నారు. ఎటువంటి సమస్య వచ్చిన కార్మికుల పక్షాన పోరాడుతామని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బుడ్డీరవు శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అంకగళ్ల కుమార్, కల్లుగీత కార్మిక సంఘం నాయకులు మాదారం నర్సింహ, ఉపాధి కూలీలు, గ్రామపంచాయతీ కార్మికులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సత్వరమే తాగునీటిని అందించాలి

### బీఆర్ఎస్ యువజన విభాగం మండల అద్యక్షుడు వనపర్తి బద్రీనాథ్ గుప్తా

**మంచాల, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 18) :** మండలంలో గత 10 రోజులుగా నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించి, ప్రజలకు సత్వరమే తాగునీటిని అందించాలని బీఆర్ఎస్ యువజన విభాగం మండల అద్యక్షుడు వనపర్తి బద్రీనాథ్ గుప్తా డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ప్రజాపాలనలో ప్రజలకు తాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత 10 రోజులుగా మిషన్ భగీరథ నీరు సరఫరా లేక వేలకు వేలు డబ్బులు ఖర్చు చేసి నీటి ట్యాంకర్‌తో నీటిని కొనుగోలు చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ హయంలో ఎప్పుడూ కూడా ప్రజలు ఇన్ని రోజులు నీటి తిప్పలు పడలేదని గుర్తుచేశారు. సంబంధిత అధికారులు స్పందించి సత్వరమే ప్రజలకు తాగునీటిని




విలేకరులతో మాట్లాడుతున్న వనపర్తి బద్రీనాథ్ గుప్తా తదితరులు

అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎండీ జానీ పాష, జిఎంపిఎస్ చైర్మెన్ కసరమోని మహేందర్ యాదవ్, మండల యువజన విభాగం ఉపాధ్యక్షుడు పి. యాదగిరి గౌడ్, కృష్ణ కురుమ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కార్యకర్త కుమ్మరి రాములు మృతి బాధాకరం : ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి



కొత్తపేటలో కుమ్మరి రాములు పార్థివదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

**కేశంపేట, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 18):** కేశంపేట మండలం కొత్తపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కుమ్మరి రాములు మృతి చెందడం చాలా భాధాకరమని ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి అన్నారు. గురువారం కొత్తపేటలో కుమ్మరి రాములు పార్థివదేహానికి ఎమ్మెల్సీ నివాళులర్పించి ఆయన కుటుంబసభ్యులను ఓదార్చారు. రాములు కుటుంబానికి ఎమ్మెల్సీ రూ.5 వేలు, మాజీ సర్పంచ్ నవీన్‌కుమార్ రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నవీన్‌కుమార్, తాండ్ర విష్ణువర్ధన్‌రెడ్డి, మల్లేష్‌యాదవ్, ప్రభాకర్‌రెడ్డి, యారం శేఖర్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, సాజిద్, జగన్‌రెడ్డి, యాదయ్యగౌడ్, కుమార్‌గౌడ్, లక్ష్మయ్య, విజయ్‌కుమార్, నరేష్‌యాదవ్, రజనీకాంత్‌గౌడ్, కృష్ణ, బాలయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విత్తనాలతో మంచి దిగుబడులు

- సీనియర్ శాస్త్రవేత్త డా.కె.సుజాత




చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 18): ప్రభుత్వం పంపిణీ చేసిన విత్తనాలతో మంచి దిగుబడులు వచ్చే అవకాశం ఉందని వ్యవసాయ విశ్వవిద్యాలయం బయోటెక్నాలజీ విభాగం సీనియర్ శాస్త్రవేత్త డా.కె.సుజాత అన్నారు. క్యూ ఎస్వీ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం పంపిణీ చేసిన వరి, జొన్న విత్తనాలతో చేవెళ్ల మండలం కుమ్మెర, రావులపల్లి గ్రామాల్లోని రైతులు సాగు చేసిన పంటలను గురువారం ఏఈవో బాలకోటేశ్వర్‌తో కలిసి ఆమె పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ....ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనాలు అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం క్యూ ఎస్వీ కార్యక్రమం చేపట్టిందని, గత జూన్ మాసంలో వివిధ జిల్లాలోని ఆయా మండలాలకు వరి, జొన్న, కంది విత్తనాలను ప్రొ.జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ శాఖ సౌజన్యంతో పంపిణీ చేసిందన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసిన విత్తనాలతో సాగు చేసిన పంటల్లో మొక్కల పెరుగుదల, సామర్థ్యం బాగుందని, మంచి దిగుబడులు వచ్చే అవకాశం ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ముడిమ్యాల సోసైటి డైరెక్టర్ కేసారం నరేందర్, రైతులు పాల్గొన్నారు.

# సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలను తెలుపాలి

### – డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కాంచనలత




**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 18):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు తెలపాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.సి.హెచ్ కాంచనలత అన్నారు. చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.... తెలంగాణలోని ప్రతి ఆడపడుచులు గొప్పగా జరుపుకునే పండుగ బతుకమ్మ అని, గౌరి దేవిని వివిధ రకాల పూలతో ఆరాధిసారని తెలిపారు. వివిధ వర్ణరంజిత పూలతో బతుకమ్మలను అలంకరించడం, అద్భుతమైన రంగోళీలు వేయడం, జానపద పాటలు పాడటం వంటి కార్యక్రమాలు తెలంగాణ సంస్కృతికి నిదర్శనంగా నిలిచాయన్నారు. ఈసందర్భంగా మహిళా అధ్యాపకులు విద్యార్థులను పూల బతుకమ్మలు తయారు చేయించారు. బతుకమ్మలను పేర్చి ఆటపాటలు ఆడి చెరువులో నిమజ్జనం చేశారు. ఈకార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# సంబంధిత శాఖల సమన్వయంతో జిల్లా సర్వే నివేదిక రిపోర్ట్ తయారు చేయాలి...

**● జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ఆదేశం**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 18):** జిల్లా సర్వే నివేదిక రిపోర్ట్ సంబంధిత శాఖల సమన్వయంతో తయారు చేయాలనీ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు. గురువారం మినీ వీడియో కాన్ఫరెన్సు హాలు నందు సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వికారాబాద్ జిల్లా లో చిన్న తరహా ఖనిజాలు మరియు ఇసుక పర్యావరణ అనుమతి ఇవ్వటం కోసం సుప్రీం కోర్ట్ ఆర్డర్స్ మేరకు మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్ మెంట్ కేంద్ర అటవీ శాఖ వాతావరణమంత్రిత్వ శాఖ వారు పర్యావరణ అనుమతులు ఇచ్చే ముందు జిల్లా సర్వే నివేదికను సమర్పించాలని తెలిపారు. ఈ జిల్లా సర్వే నివేదికను ఆదారంగా చేసుకొని స్టేట్ ఎన్విరాన్మెంట్ ఇంపాక్ట్ అసెస్మెంట్ అథారిటీ వారు పర్యావరణ అనుమతులను జారి చేస్తారని తెలిపారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు తమ శాఖలకు సంబంధించిన సమాచారా న్ని నిర్ణీత గడువులోపు సమర్పిం చాలని ఆదేశించారు. ఆ సమాచారాన్ని క్రోడీకరించి జిల్లా సర్వే నివేదికను రాష్ట్ర కాలుష్య మండలికి అందజేయాలని సూచిం చారు. ఈ సమావేశంలో ఆర్ డి ఓ వాసు చంద్ర, జిల్లా మైనింగ్ శాఖ ఏ.డీ. సత్యనారాయణ, ఇరిగేషన్ ఎస్ఇ సీతారం, ఇఇ పిఆర్ ఉమేష్ కుమార్, గ్రౌండ్ వాటర్ రవి, టిజిఎండిసి శ్రీకాంత్ ఆర్ అండ్ బి శ్రీధర్ రెడ్డి, సి పి ఓ వెంకటేశ్వర్లు సత్యనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




# మహిళల ఆరోగ్య పరిరక్షణకు స్వస్థ్ నారీ, సశక్తి పరివార్ అభియాన్ కేంద్రం ఉపయోగపడుతుంది

**- ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి**

ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 18) : మహిళలు, పిల్లల ఆరోగ్య పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన స్వస్థ్ నారీ, సశక్తి పరివార్ అభియాన్ ఎంతో ఉపయోగపడుతుందని మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి తెలిపారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని నారపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళా, శక్తి వంతమైన కుటుంబం (స్వస్థ్ నారీ, సశక్తి పరివార్ అభియాన్) కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ అక్టోబర్ 2వ తేదీ వరకు మహిళలకు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి, మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించా రు. ఆరోగ్యంగా ఉండే మహిళే కుటుంబాన్ని బలం గా నిలబెట్టగలదన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ సత్యవతి, వైద్యాధికారి డాక్టర్ శోభన, స్పెషలిస్ట్ డాక్టర్ అలకనంద, మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, పిర్జాదిగూడ మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు సింగిరెడ్డి సాయిరెడ్డి, మెట్టు బాల్ రెడ్డి, సుర్వి రవీందర్ గౌడ్, నాయకులు అబ్బవతి నర్సింహా, సుర్వి శ్రీనివాస్ గౌడ్, నర్రి కాశయ్య, నల్లవెల్లి శేఖర్, మీసాల రాజేష్ కుమార్, బద్దం జగన్ మోహన్ రెడ్డి, సామల సందీప్ రెడ్డి, రేను లక్ష్మారెడ్డి, ఓరుగంటి వెంకటేష్ గౌడ్, మోటువల్లి శ్రీనివాస్, అక్రమ్ ఆలీ, నాగులపల్లి రమేష్, బొడ్డు నాగార్జున, జితేందర్ నాయక్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పేద మహిళలను సంఘాల్లో చేర్పించుట 100% పూర్తి చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ ఎం. సుధీర్ వెల్లడి**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 18): నిరుపేద, పేద మహిళలను మహిళ సంఘాలలో చేర్పించుట వంద శాతం పూర్తిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎం.సుధీర్ తెలిపారు. గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మెప్మా సిబ్బంది మరియు రిసోర్స్ పర్సన్స్‌కి జిల్లా వ్యాప్తంగా మెప్మా కార్యాక్రామాలపైన సమీక్ష సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మహిళలు ఆర్థికంగా ఎదగాలంటే చదువు ఉండాలి, అందరు చదువుకోవాలన్నారు. మీరు చదువుకుంటూ మీ పిల్లలను కూడా చదివించాలన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ఎస్ ఎల్ఫ్, టీఎల్ ఫ్, మరియు ఎస్ హెచ్ జి ,పీడబ్ల్యు డి సంఘాలను 100 % పూర్తి చేయాలన్నారు. బ్యాంక్ లింకేజి ఈ సంవత్సరం 800 సంఘాలకు 100 కోట్లు ఇప్పించాలని, సెల్ఫ్ ఎంప్లాయ్మెంట్ప్రోగ్రాం లో అందరి కిబ్యాంకు లోన్లు ఇప్పించాలన్నారు. లోక కళ్యాణ మేళా( PMSVA Nidhi Program) ఆక్టోబర్ 2వ తేదిలోపు పూర్తిచేయాలని, లోన్ భీమా అప్లీకేషన్స్ అన్లైనో పూర్తి చేయాలన్నారు. అమ్రుత్ మిత్ర చెట్లు నాటే కార్యాక్రమంలో మహళలు పాల్గొని చేట్లు నాటాలన్నారు. జిల్లాలో నిరాశ్రయులకు నిర్మించిన ె ష ల్ట ం ో ల న ు ఉపయోగంలోకి తీసుకురావాలన్నారు. మహిళ సభ్యుల ఉత్పత్తులను మరియు వీధి విక్రయదారులను అభివృద్ధి లోకి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్ రవి కుమార్, టి.ఎం.సి. వెంకటేష్ తాండూరు టి.ఎం.సి శ్ఎన్.రాజేంద్ర ప్రసాద్, నాలుగు మున్సిపాలిటీ (వికారాబాద్, తాండూరు, పరిగి, కొడంగల్) లకు సంబంధించిన మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# చెట్టుకొమ్మ విరిగిపడి విద్యార్థికి గాయాలు...

**● క్రీడా సెలక్షన్ కోసం వచ్చిన జిన్గుర్తి మోడల్ పాఠశాల విద్యార్థికి గాయాలు ● ఆసుపత్రికి తరలింపు ● బషీరాబాద్ జడ్.పి.హెచ్.ఎస్ బాలురు పాఠశాలలో సంఘటన**



బషీరాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 18): బషీరాబాద్ మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ బాలురు ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న చెట్టుకొమ్మ విరిగిపడి విద్యార్థికి తీవ్ర గాయాలు అయ్యాయి. అండర్ 14 అండర్ 17 క్రీడా సెలెక్షన్స్ కోసం వచ్చిన జిన్ విద్యార్థికి పాఠశాల అవవరణలో ఉన్న రాగి చెట్టు కొమ్మ విరిగిపడడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. తాండూరు పట్టణం వాల్మీకీ నగర్‌కు చెందిన సుశాంత్ అనే విద్యార్థి తాండూరు మండలం జినుగుర్తి మోడల్ స్కూల్ తరపున క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు వచ్చాడు. తోటి స్నేహితులతో కలిసి పాఠశాల మైదానంలో ఉన్న రావి చెట్టు కింద నిలుచున్నాడు. అంతలోనే అకస్మాత్తుగా చెట్టుకొమ్మ విరిగి విద్యార్థి తలపై పడింది. దీంతో విద్యార్థి తీవ్రగాయాలపాలయ్యాడు. గమనించిన ఉపాధ్యాయులు వెంటనే చికిత్స నిమిత్తం తాండూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు రిఫర్ చేశారు. వైద్యుల సూచన మేరకు విద్యార్థిని హైదరాబాద్‌కు తరలించినట్లు సమాచారం.

# మాజీ ఎంపి రంజిత్ రెడ్డికి బర్త్ డే విషెస్ చెప్పిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి...

**పలువురితో కలిసి వెళ్లిన ఎమ్మెల్యే బుయ్యని**



**తాండూరు, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 18):** తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి గురువారం నాడు చేవెళ్ల పార్లమెంట్ మాజీ ఎంపి రంజిత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రంజిత్ రెడ్డి బర్త్ డే సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్యతో పాటు పలువురు నేతలతో కలిసి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. పలువురు నేతలు కూడా రంజిత్ రెడ్డి ని ఘనంగా సన్మానం చేశారు.

# అన్నోజిగూడ గాయత్రి ఆలయంలో శరన్నవరాత్రి

**ఏర్పాట్లను పరిశీలించిన బోయపల్లి కొండల్ రెడ్డి**



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 18) :** పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ గాయత్రి మాత ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్ లను గురువారం ఆలయ ట్రస్ట్ సభ్యులు, మాజీ మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈ నెల 22న ప్రారంభమయ్యే శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుగేలా ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. అన్ని వయస్సుల భక్తులు సౌకర్యవంతంగా అమ్మవారిని దర్శించుకునేందుకు అవసరమైన సదుపాయాలు కల్పించామని పేర్కొన్నారు. శుభ్రత, రక్షణ, విద్యుత్ లైట్లు, ఆలంకరణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించినట్టు తెలిపారు. ప్రజలంతా ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కార్తీక్ పంతులు, కౌశిక్ పంతులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com

శుక్రవారం
19 సెప్టెంబర్ 2025

# బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటా...

## – ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌రెడ్డి

**కేశంపేట, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 18):** బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఆపద, అత్యవసర సమయాల్లో ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌రెడ్డి హామి ఇచ్చారు. కేశంపేట మండలంలోని కొత్తపేట, ఇప్పలపల్లి గ్రామాల్లో గురువారం లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను నాయకులుతో కలిసి ఆయన పంపిణీ చేశారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వం లేదని ఆధైర్యపడవద్దని, పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు ఎల్లవేళలా కృషి చేయాలని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు అధికార పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని తాను అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. కొత్తపేటకు చెందిన ప్యారసాని లక్ష్మమ్మ, కొండి రమేష్ , ఇప్పలపల్లి గ్రామానికి చెందిన కొమ్ముగారి అశ్విత్, కొమ్ముగారి అక్షయ్‌కుమార్ కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నవీన్‌కుమార్,



అంజనేయులు, తాండ్ర విష్ణువర్దన్‌రెడ్డి, జంగయ్య, వెంకట్‌రెడ్డి, మల్లేష్‌యాదవ్, ప్రభాకర్‌రెడ్డి, యారం శేఖర్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, యాదయ్య, జంగయ్య, సాజిద్, జగన్‌రెడ్డి, యాదయ్యగౌడ్, కుమార్‌గౌడ్, లక్ష్మయ్య, విజయ్‌కుమార్, నరేష్‌యాదవ్, కృష్ణలతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డబుల్ రోడ్‌కు నిధులు మంజూరు



- హర్షం వ్యక్తం చేసిన అందెల శ్రీరాములు యాదవ్

కందుకూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 18): శ్రీశైలం జాతీయ రహదారి అవేర్ ఆసుపత్రి నుండి తిమ్మాపూర్ వరకు డబుల్ రోడ్డుకు కేంద్ర ప్రభుత్వం సీఆర్ఐఎఫ్ నిధులు మంజూరు చేశారు.రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ అందెల శ్రీరాములు యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ.. ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించి కేంద్ర మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి, చేవేళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి వెంటనే స్పందించి కేంద్ర రవాణ, రహదారుల శాఖమంత్రి నితిన్ గడ్కరికి దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందన్నారు. కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించి అవేర్ హస్పిటల్ నుండి లేమూరు మీదుగా తిమ్మాపూర్ వరకు 14 కిలోమీటర్ల మేర 38 కోట్లు నిధులు మంజూరు చేసిన శ్రీరాములు పేర్కొన్నారు. కేంద్ర మంత్రులు గడ్కరీ, కిషన్‌రెడ్డి, ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి లకు మహేశ్వరం నియోజకవర్గం ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# రైతులు నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలి




## శాస్త్రవేత్త డాక్టర్ స్వర్ణలత

మంచాల, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 18) : రైతులు నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసుకొని, శాస్త్రవేత్తల సిఫార్సు మేరకు ఎరువులు వినియోగించడం ద్వారానే అధిక దిగుబడులు సాధ్యమని ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ స్వర్ణలత సూచించారు. ఇటీవల ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం నుండి రైతులకు పంపిణీ చేసిన కేఎన్ఎం 1638 విత్తన వరి సాగు చేస్తున్న మంచాల, లింగంపల్లి గ్రామాల రైతుల పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులు నాణ్యమైన విత్తనాలను తోటి రైతులకు అందించాలని కోరారు. రసాయన ఎరువులకు బదులుగా సేంద్రియా ఎరువులను వినియోగించాలని తద్వారా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎ శ్రీలత, ఎఈవో లింగస్వామి, రైతులు రవీందర్ రెడ్డి, పాండయ్యా, యాదయ్య తదితరులు ఉన్నారు.

# ఘనంగా మాజీ ఎంపీ రంజిత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన

## మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి

**కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 18):** చేవేళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డికి జన్మదిన వేడుక లు అభిమానులు,నాయకులు,కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు.గురువారం నగరంలోని ఆయన నివాసంలో కందుకూరు మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో సన్మానించి,పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వచ్చే ఎన్నికల్లో గెలిచి మంత్రి పదవి పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సత్తినేని వెంట్రామ్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాణప్రతాప్‌రెడ్డి, మాజీ ఎంపీపీ పల్స మహేష్ గౌడ్, మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి, మహేశ్వరం మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కంబాలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, బొమ్మకూరు ప్రశాంత్, మాజీ



యూత్ అధ్యక్షులు డిల్లీ శ్రీధర్ ముదిరాజ్, బీసీ సెల్ అధ్యక్షులు సరికొండ జగన్,సీనియర్ నాయకులు సోలిపేట్ అమరేందర్‌రెడ్డి, సురసాని గోపాల్‌రెడ్డి, సింహారెడ్డి,సురసాని వీరారెడ్డి పాల్గొన్నారు.

# స్వచ్ఛతతోనే ప్రజారోగ్యం మెరుగు

- ఎంపీడీవో బాలశంకర్ • మండలంలోని వివిధ గ్రామాలలో శ్రమదాన కార్యక్రమాలు నిర్వహణ



గ్రామంలో శ్రమదానం నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది

మంచాల, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 18) : పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ స్వచ్ఛ సంస్కృతిని పెంపొందించుకోవడం ద్వారా ప్రజారోగ్యం మెరుగుపడుతుందని ఎంపీడీవో బాలశంకర్ అన్నారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని అన్ని గ్రామాలలో శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో బాలశంకర్ మాట్లాడుతూ.. ఇంటితో పాటు.. వీధులను పరిశుభ్రంగా ఉంచుకోగలితే వ్యాధులు దరిచేరవని..మనతో పాటు సమాజంలో అందరూ ఆరోగ్యంగా ఉండే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతితో బదిలీపై ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు



కందుకూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 18): కందుకూరు మండలంలోని బాచుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్‌లుగా పదోన్నతి పొంది బదిలీపై వెళ్లారు. ఈ మేరకు గురువారం పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించి బదిలీపై వెళ్తున్న కె.సూర్యప్రభ, కె.మల్లిఖార్జున్‌లను ప్రధానోపాధ్యాయులు కె.రవి, మాజీ సర్పంచ్ యాలాల శ్రీనివాస్‌లు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.ఈసందర్భంగా రవి మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధిలో ఇరువురు ఉపాధ్యాయులు అనేక విధాలుగా తోడ్పడ్డారని, వారు విద్యార్థుల పట్ల ఎంతో చొరవతో విద్యా బోధన చేసారని గుర్తు చేశారు.అంకితభావం గల ఉపాధ్యాయులు ఏ పాఠశాలకు వెళ్లిన అక్కడ విద్యాభివృద్ధి జరుగుతుందని అన్నారు. శ్రీనివాస్ మాట్లాడుతూ.... ఉపాధ్యాయులుగా ప్రమోషన్లు పొంది మంచి స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ లూషమ్మ, ఉపాధ్యాయులు జంగయ్య, మధు,రమేష్‌లు ఉన్నారు.

## పాఠశాలను సందర్శించిన ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి



**కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 18):** రంగారెడ్డి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి డాక్టర్ రామచంద్రుడు గురువారం మండలంలోని నేదునూరు ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈసందర్భంగా ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు విజయమోహన్ శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా రామచంద్రుడు మాట్లాడుతూ... సీఎం రేవంత్‌రెడ్డి క్రీడలకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని, పాఠశాలల్లో విద్యార్థులను కబడ్డీ, వాలీబాల్,ఖోఖో, లాంగ్‌జంప్ వంటి క్రీడల్లో పాల్గొనే విధంగా పీఈటీ, పిజికల్ డైరెక్టర్లు చొరవ తీసుకోవాలని సూచించారు. క్రీడల పట్ల ఆసిక్తి కలిగించే విధంగా శిక్షణ ఇవ్వాలని, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఎలాంటి సాకారం కావాలన్న ఫెడరేషన్ సిద్దంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో పీడీ అబ్దుల్లా, ఉపాధ్యాయులు శ్రీవాణి,గిరిజ, డాక్టర్ ఎండి బషీర్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ జన్మదినం సందర్భంగా దేవాలయంలో స్వచ్ఛభారత్

**● గ్రామాలలో ముఖ్యంగా త్రాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి ● ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి చొరవతో యాలాల కేంద్రంలో అభివృద్ధి ● ప్రతి గ్రామంలో కేంద్ర ప్రభుత్వం నిధులతో అభివృద్ధి ● బీజేపీ జిల్లా ఎన్నికల ఇన్చార్జి మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా**



వికారాబాద్ డెస్క్,మేజర్ న్యూస్(సెప్టెంబం 18): భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా రెండవ రోజు ఈ వివిధ సేవా కార్యక్రమంలో భాగంగా రసూల్ పూర్ హనుమాన్ దేవాలయంలో బీజేపీ మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా ఆధ్వర్యంలో బిజెపి నాయకులు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.జిల్లా ఎన్నికల ఇంచార్జ్ బాలేశ్వర్ గుప్తా మాట్లాడుతూ...నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా గ్రామాల్లో దేవాలయలలో విస్తృతంగా శ్రమదానం,సేవా కార్యక్రమాలు చేపట్టాలని,అలాగే కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేసి, గ్రామస్థాయిలో బీజేపీ బలపడేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆలయ పరిసరాలలో చెత్త చెదరాన్ని తొలగించి చీపిరి కట్టలతో పరిసరాలను పరిశుభ్రం చేశారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి పటేల్ విజయ్ కుమార్ మాట్లాడుతూ..ఆలయంలో వేతనాలు చెల్లించడం గుడి ఆవరణ ప్రాంతాలలో శుభ్రంగా ఉంచేందుకు ఏర్పాటు చేయాలని కోరారు. బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని గాంధీ జయంతి వరకు సేవా కార్యక్రమాలను పార్టీ కార్యకర్తలు నాయకులు నిర్వహించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీకి చెందిన అభ్యర్థులను గెలిపిస్తే మరింత ప్రజలకు సేవ చేసుకునే భాగ్యం లభిస్తుందని అన్నారు.యలాల్ మండల బిజెపి అధ్యక్షుడు ఆకుల శివకుమార్ మాట్లాడుతూ... ఎంపీ నిధులతో యాలాల గ్రామంలో ముఖ్యంగా తాగునీటి ఉన్న సమస్య గ్రామాలలో సమస్యను పరిష్కారం చేసేందుకు ఎంపీ నిధులతో బోర్లను వేయడం జరుగుతుందని అన్నారు. బుధవారం యాలాల గ్రామంలో ఒక బోరు వేయగా గురువారం మరొక బోరు గ్రామంలో వేస్తున్నామని చెప్పడం జరిగింది. మరొక మూడు గ్రామాలకు బోర్లను వేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు రాములు నాయక్ ,బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, జిల్లా నాయకులు, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తూముకుంటలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

**: మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ డిమాండ్**

**● మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్‌కు ఫిర్యాదు**



**శామీర్‌పేట,మేజర్ న్యూస్ (సెప్టెంబర్,18) :** మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా తూముకుంట మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలు అదుపు లేకుండా సాగుతున్నాయని మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన గురువారం హైదరాబాద్ మాసబ్‌ట్యాంక్‌లోని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ & డైరెక్టర్ కార్యాలయానికి లిఖితపూర్వక ఫిర్యాదు సమర్పించారు.

ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ నాగేష్ తన ఫిర్యాదులో పేర్కొంటూ – తూముకుంట మున్సిపాలిటీ 7వ వార్డు, సాయి నగర్ కాలనీలోని సర్వే నంబర్ 334లో నోముల మధుసూధన్ రెడ్డి, నోముల సులోచన రెడ్డి అనుమతులు లేకుండా ఒక షెడ్ నిర్మాణాన్ని చేపడుతున్నారని తెలిపారు. స్థానిక గ్రామస్తుల ఫిర్యాదుతో మున్సిపాలిటీ అధికారులు 14.09.2025న నిర్మాణాన్ని ఆపాలని నోటీసు జారీ చేసినప్పటికీ, సంబంధిత వ్యక్తులు పట్టించుకోకుండా నిర్మాణాన్ని కొనసాగించారని ఆయన పేర్కొన్నారు.

తర్వాత మున్సిపాలిటీ అధికారులు స్థలాన్ని మరోసారి పరిశీలించి అక్రమ నిర్మాణాన్ని గమనించి, ఆస్తిని స్వాధీనం చేసుకుంటూ నోటీసు జారీ చేసినా, వారిద్దరూ మళ్లీ ఆ స్థలంలోకి ప్రవేశించి పనులు కొనసాగించడం చట్టవిరుద్ధమని మాజీ సర్పంచ్ నాగేష్ తెలిపారు. ఇది మున్సిపల్ అధికారుల ఆదేశాలను ధిక్కరించడం మాత్రమే కాకుండా క్రిమినల్ చట్టాల ప్రకారం శిక్షార్హమని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు.

అదే సమయంలో మున్సిపల్ అధికారులు అక్రమ నిర్మాణదారులతో హ్యాండ్ ఇన్ గ్లోవ్లా వ్యవహరిస్తున్నారని, ఆస్తిని సీజ్ చేయడం కేవలం ప్రజలను మభ్యపెట్టేందుకు చేసిన నాటకమని ఎద్దు నాగేష్ ఆరోపించారు. "ఈ అక్రమ నిర్మాణాన్ని తక్షణమే ఆపి, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, తూముకుంట మున్సిపాలిటీ పనితీరును సమగ్రంగా విచారించాలని" మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్‌ను మాజీ సర్పంచ్ నాగేష్ కోరారు.

# ఐసీడీఎస్ తాండూరు ఆధ్వర్యంలో
# అంగన్‌వాడీల్లో పోషణ సంబరాలు

**ముఖ్య అతిథిగా ఎంపిఓ యాదయ్య**



**వికారాబాద్ డెస్క్,మేజర్ న్యూస్(సెప్టెంబర్ 18):** మండలం పరిధిలోని అగ్గనూర్ అగ్గనూర్ రైతు వేదికలో ఐసీడీఎస్ ప్రాజెక్టు తాండూర్ నియోజకవర్గం పరిధిలోని యాలాల్ బషీరాబాద్ మండలంలో పోషణ.కార్యక్రమానికి అంగన్వాడి టీచర్లు కొన్ని రకాల వంటలను బాలామృతంతో తయారు చేసిన వంటకాలను స్టాలు ఏర్పాటు చేశారు,ఈ కార్యక్రమానికి యాలాల ఎంపీవో అగ్గనూర్ ప్రత్యేక అధికారి యాదయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మహిళా శిశు సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణులు,బాలింతలకు పౌష్టికాహారం అందిస్తున్నారు. ఇంటి వద్ద సమతుల ఆహారం అందించడంపై పేదరికం,కుటుంబ పరిస్థితులు,తదితర కారణాలతో తల్లిదండ్రులు తగిన శ్రద్ద చూపడం లేదు.గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీ పనులు చేస్తూ జీవనం గడిపే వారు అధికం.వీరికి పోషకాలపై అవగాహన ఉండడం లేదు.ఈ నేపథ్యంలో చిన్నారులు, గర్భిణులు, బాలింతలు పోషకాహార లోపాన్ని అధిగమించి సంపూర్ణ ఆరోగ్య సమాజం కోసం రాష్ట్ర ప్రభుత్వం మహిళా శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 8 నుంచి పోషణ పక్షం 2025 పోషణ్ అభియాన్ పేరిట ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణకు శ్రీకారం చుట్టింది పోషకాహార లోపంలేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో కార్యక్రమాలను రూపొందించారు.

ఈ కార్యక్రమంలో సిడిపిఓ శ్రీలక్ష్మి, అంగన్వాడి సూపర్వైజర్లు జ్యోతి, మీనాక్షి, యాలాల బషీరాబాద్ సూపర్వైజర్లు,అగ్గనూర్ పంచాయితీ సెక్రటరీ రమాదేవి.(డీఈవో) డాటా ఎంట్రీ ఆపరేటర్ మహేష్ అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# పాంబండ ఆలయాని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం..

**ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి**



ఆలయ అభివృద్ధిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే.

**వికారాబాద్ డెస్క్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 18):** కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్లికిచర్ల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం తెలంగాణ టూరిజం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉపేందర్ రెడ్డి తో స్థానిక నాయకులతో కలిసి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి చర్చించి ఆలయ అభివృద్ధి కోసం కావాల్సిన మరిన్ని పనుల గురించి చర్చించారు. ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రెండు బండల మధ్య కేబుల్ బ్రిడ్జి వేసేందుకు ప్రణాళిక చేపట్టాలని అన్నారు. అంతేకాకుండా ఆలయంలో అన్ని అభివృద్ధి పనులు వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, పాంబండ ఆలయ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగయ్య ముదిరాజ్, యువజన కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, కొమ్ము శ్రీనివాస్ ఆలయ అర్చకులు పాండు శర్మ తదితరులు పాల్గొన్నారు.



రెండు బండల మధ్య కేబుల్ బ్రిడ్జి గురించి చర్చిస్తున్న దృశ్యం.

# బీజేపీ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం...

**బీజేపీ నేత రమేష్ ఆధ్వర్యంలో భారీగా తరలి వచ్చిన యువత**



**తాండూరు,మేజర్ న్యూస్(సెప్టెంబర్ 18):** భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినం సందర్భంగా గురువారం నాడు తాండూరు టౌన్ లోని తులసీ గార్డెన్‌లో రక్త దాన శిబిరం ను ఏర్పాటు చేశారు. బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉప్పరి రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ రక్త దాన శిబిరం సాగింది.ఈ రక్త దాన శిబిరంలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రమేష్ కుమార్ మాట్లాడుతూ.... భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా వారం రోజుల పాటు వివిధ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.దేశ అభివృద్ధి కోసం, ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారు అని అన్నారు.ప్రధాని మోడీని చూసి ప్రపంచదేశాలు ఎంతో గర్వ పడుతున్నారు అని చెప్పారు. మోడీ జన్మదినం సందర్భంగా వారం రోజుల పాటు సాగుతున్న కార్యక్రమం లో బీజేపీ, ఏబీవీపీ, విశ్వ హిందూ పరిషత్, హిందూ వాహిని, బజరంగ దళ్, స్వచ్చంద సంస్థ ప్రతినిధులు ఎంతో కృషి చేస్తున్నారు అని రమేష్ కుమార్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో బీజేపీ పార్టీ నేతలు సుభాన్ రెడ్డి, కృష్ణ ముదిరాజ్, నాగారం మల్లేశం, సాహు శ్రీలత, రజనీకాంత్, మఠం మల్లు, శ్రీకాంత్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు. రక్త దానం చేసిన వారికి డాక్టర్స్ చేతుల మీదుగా సర్టిఫికెట్‌లు అందజేశారు.

# యాసంగి సీజన్ సిఎంఆర్‌ను తక్షణమే పూర్తిగా అందజేయాలి...

### మిల్లర్లను ఆదేశించిన జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 18):** యాసంగి 2024-25 సీజన్‌కు సంబంధించి బకాయిలో ఉన్న కస్టమ్ మిల్లింగ్ బియ్యం (CMR)ను మిల్లర్లు తక్షణమే పూర్తిగా అందజేయాలని, అలాగే ఖరీఫ్ మరియు రబీ సీజన్లకు సంబంధించిన బియ్యం డెలివరీలను వేగవంతం చేయాలని రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ రైస్ మిల్లర్లను ఆదేశించారు.గురువారం తన చాంబర్‌లో రైస్ మిల్లర్లతో ఆయన జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..., మిల్లర్లు తమ మిల్లు సామర్థ్యం మేరకు CMR బియ్యాన్ని ఎఫ్‌సీఐకి సమయానికి అందజేయాలని కోరారు.అలాగే మిల్లర్లు తమకు అప్పగించిన ధాన్యం పరిమాణానికి తగినట్టుగా బియ్యం సరఫరా చేసుకోవాలని, తమ బాధ్యతగా భావించాలని ఆయన మిల్లర్లకు సూచించారు. బ్యాంకు గ్యారంటీ లేకుండా ప్యాడి ఇవ్వడానికి వీలు లేదని, తప్పనిసరిగా బ్యాంక్ గ్యారంటీ ఉండాలన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా, గ్యాప్ ఎక్కడ కూడా లేకుండా చూడాలన్నారు.ఎఫ్‌సీఐ అధికారులు డెలివరీలకు అనుగుణంగా తగిన సంఖ్యలో గోదాములను ఏర్పాటు చేసి, జిల్లా యంత్రాంగానికి పూర్తి సహకారం అందించాలని పేర్కొన్నారు. గోదాముల్లో సరైన తరలింపు కోసం తగినంత మంది హమాలీలు ఏర్పాటు చేసుకోవాలని అధికారులను ఆయన కోరారు.జిల్లాలో స్థల కొరత ఉండకుండా గోదామును ప్రత్యామ్నాయంగా వినియోగించేందుకు ఎఫ్‌సీఐ చర్యలు తీసుకోవాలని, అలాగే బియ్యం నిల్వ మరియు రవాణా సులభతరం చేసేందుకు రైల్వే వ్యాగన్ ల కేటాయింపు పెంచాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల మేనేజర్ మోహన్ కృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి సుదర్శన్ ,శ్రీనివాస్ గుప్తా, శ్రీధర్ రెడ్డి, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వం విద్యారంగానికి మొదటి ప్రాధాన్యత

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




**షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 18):** రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి మొదటి ప్రాధాన్యత నిస్తుందని, విద్యావ్యవస్థ పటిష్టతకు ప్రత్యేక ప్రణాళికల ద్వారా ముందుకు పోతుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం ఫరూఖ్‌నగర్ మండలం కిషన్‌నగర్ గ్రామ శివారులో గల ఇండియన్ హైట్స్ పాఠశాల ఆవరణలో 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆద్వర్యంలో అండర్ 14, అండర్ 17 విభాగంలో వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై క్రీడా పోటీలను ప్రారంబించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలన్నారు. క్రీడల ద్వారా శారీరక దృడత్వంతో పాటుగా మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. నిత్యం క్రీడలు ఆడటం ద్వారా మేథాశక్తి, చురుకుతనం పెంపొందించు కోవచ్చన్నారు.

ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి అహర్నిషలు కృషిచేస్తున్నారని అన్నారు. ఇందులో బాగంగానే నిరుపేద విద్యార్థుల కోసం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రతి పాఠశాలలో పీడి ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ఈ కార్యక్రమ ంలో ఎంఈవో మనోహర్, ఇండియన్ హైట్స్ స్కూల్‌చైర్మెన్ సజ్జల భువనేశ్వర్, ద్రాక్షాయణి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, నాయకులు చల్లా శ్రీకాంత్ రెడ్డి, బాల్‌రాజ్‌గౌడ్, అగ్గనూరి భస్వం, సీతారాం, రాయికల్ శ్రీనివాస్, నర్సింహ్మా రెడ్డి, ఖదీర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# మునీరాబాద్‌ను మోడల్ వార్డుగా తీర్చిదిద్దుతాం

- **కమిషనర్ వెంకట గోపాల్**
- **అఖిలపక్ష నాయకులతో గ్రామ సమస్యలపై ప్రత్యక్ష పరిశీలన**




**మేడ్చల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 18):**

మునీరాబాద్‌ను మోడల్ వార్డుగా అభివృద్ధి చేస్తామని గుండ్లపోచంపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ స్పష్టం చేశారు. గ్రామంలోని అఖిలపక్ష నాయకులు సహకరిస్తే అభివృద్ధి పనులు మరింత వేగవంతం అవుతాయని ఆయన తెలిపారు.

బుధవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మునీరాబాద్ మాజీ సర్పంచ్ గణేష్ నేత చిట్టిమిల్ల, మాజీ ఉపసర్పంచ్ నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బలరాం రెడ్డి తదితరులు కమిషనర్‌ను కలిసి గ్రామ సమస్యలను వివరించారు. మునీరాబాద్ గ్రామపంచాయతీ గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో విలీనం అయిన తర్వాత అనేక సమస్యలు తలెత్తాయని వారు తెలిపారు.

వెంటనే స్పందించిన కమిషనర్ గురువారం ఉదయం మార్నింగ్ వాక్ లో మాజీ సర్పంచులు, అఖిలపక్ష నాయకులతో కలిసి గ్రామంలోని సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు.

మునీరాబాద్ గ్రామపంచాయతీగా ఉన్నప్పుడు ఒక వెలుగు వెలిగిన వైకుంఠధామం, డంపింగ్ యార్డ్, పార్క్, నర్సరీ, క్రీడా ప్రాంగణాలు గత ఏడాది కాలంగా నిర్లక్ష్యానికి గురవుతున్నాయని, వాటిని పునరుద్ధరించి ప్రజల వినియోగానికి అందుబాటులోకి తేవాలని నాయకులు కమిషనర్‌ను కోరారు.

అలాగే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కాలనీలోని భూగర్భ మోరీల అవుట్‌లెట్‌ను జనావాసాలకు దూరంగా మార్చాలని, వైకుంఠధామం చుట్టూ ప్రహరి గోడ నిర్మించాలని, పార్క్‌లోని రహదారులను, క్రీడా ప్రాంగణాన్ని శుభ్రపరచాలని, వాటి పర్యవేక్షణ కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించాలని సూచించారు.

సానుకూలంగా స్పందించిన కమిషనర్ వెంకట గోపాల్, “వీలైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. గ్రామ అభివృద్ధి కోసం పార్టీలకతీతంగా నాయకులు కలిసి ముందుకు రావడం సంతోషకరం” అని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కైరంకొండ గణేష్, గూడూరు శ్రీనాథ్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు నాగరాజు రెడ్డి, నరేందర్, డీఈ దుర్గాప్రసాద్, మేనేజర్ శ్రీనివాస్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి భాస్కర్, వార్డు ఆఫీసర్ అశ్వంత్, మధు, మహేష్, రామకృష్ణారెడ్డి, బిక్షపతి, భాస్కర్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**జల్ పల్లి, మేజర్ న్యూస్ సెప్టెంబర్ 18):** చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను గురువారం జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు పందెం కొండల్ యాదవ్ గురువారం రంజిత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొండల్ యాదవ్ మాట్లాడుతూ. ప్రజా నాయకుడు మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి అని అన్నారు. ప్రజల కోసం ఎన్నో సేవలు చేసిన ఆయనకు భగవంతుని ఆశీర్వచనలు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మాజీ కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ, నయీమ్, నాయకులు దిలీప్ గౌడ్, విజయ్ గౌడ్, సూర్య కుమార్ గౌడ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీని అకస్మిక తనిఖీ చేసిన డీపీవో



దన్నారంలో పరిసరాలను పరిశీలిస్తున్న డీపీవో

**కందుకూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 18):** రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరుగుతున్న స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో గురువారం డీపీవో సురేష్ మోహన్ ధన్నారం గ్రామ పంచాయతీని అకస్మిక తనిఖీ నిర్వహించారు.గ్రామ పరిసరాలను పరిశీలించి గ్రామంలో పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు.

★ స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా పులిమామిడి గ్రామ పంచాయతీని ఎంపీడీవో సరిత, ఎంపీవో గీత సందర్శించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రాజు గౌడ్,సిబ్బంది పాల్గొన్నారు.

# కొందుర్గు తహశీల్దార్‌గా ఆజం అలీ



**కొందుర్గు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 18):**
కొందుర్గు మండల నూతన తహశీల్దార్‌గా మహమ్మద్ ఆజం అలీ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ తహశీల్దార్‌గా పనిచేసిన రమేష్ కుమార్ బదిలీపై గత నెల 25వ తేదీన తలకొండపల్లికి వెళ్లారు. కలెక్టరేట్‌లో పనిచేస్తున్న రాజేందర్‌రెడ్డిని కొందుర్గు తహశీల్దార్‌గా బదిలీ చేయగా, ఆయన కొందుర్గు తహశీల్దార్‌గా విధుల్లో చేరలేదు. దీంతో కేశంపేట్ తహశీల్దార్‌గా పనిచేస్తున్న ఆజం అలీని కొందుర్గు తహశీల్దార్‌గా బదిలీ చేశారు.

# మాకు న్యాయం చేయండి - గ్రీన్ ఫీల్డ్స్ కాలనీ వాసుల ఆవేదన

**● అక్రమ పాస్‌బుక్స్ రద్దు - అయినా ఆక్రమణ యత్నాలు కొనసాగుతూనే...!**

**● కలెక్టర్ జోక్యం చేసుకుని సవరణ ఉత్తర్వులు ఇవ్వాలని విజ్ఞప్తి**




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్, (సెప్టెంబర్ 18):** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అల్వాల్ పరిధిలోని ఖానాజీగూడ గ్రీన్ ఫీల్డ్స్ బీ కాలనీ వాసులు తమ ప్లాట్లపై జరుగుతున్న అక్రమ ఆక్రమణలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. "మాకు న్యాయం చేయండి" అంటూ వారు గురువారం జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరికి కలెక్టరేట్ లో వినతిపత్రం సమర్పించారు. కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో కలెక్టరేట్ ఇన్వర్డ్ సెక్షన్‌లో వినతిపత్రాన్ని దాఖలు చేశారు. అనంతరం వారు జిల్లా విలేఖరులతో మాట్లాడుతూ, తమ వేదనను వెల్లడించారు.

**హైకోర్టు తీర్పు - అక్రమ పాస్‌బుక్స్ రద్దు:**

2023 జూలై 25న అల్వాల్ తహసీల్దార్ ఎస్.సంజీవ్ రెడ్డి (సర్వే నం. 385/ఎ/2 %-% 1.28 ఎకరాలు), ఎస్.మోహన్ రెడ్డి (సర్వే నం. 385/ఎ/1/2 - 1.06 ఎకరాలు) పేర్లపై పాస్‌బుక్స్ జారీ చేశారు. వీటిని హైకోర్టు 2025 ఫిబ్రవరి 10న రద్దు చేసింది. అదే సమయంలో జరిగిన సర్వే, పంచనామాను కూడా కోర్టు రద్దు చేసింది. అయినప్పటికీ, ఈ ఇద్దరు పాస్‌బుక్స్ ఆధారంగా గ్రీన్ ఫీల్డ్స్ కాలనీలోని ప్లాట్లను ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు.

**ప్రభుత్వ భూములేనని స్పష్టం:**

కాలనీ వాసులు గుర్తుచేస్తూ మాట్లాడుతూ - "ఈ భూములు 1973లో ఇనాం రద్దు చట్టం ప్రకారం ప్రభుత్వంలో విలీనం అయ్యాయి. 2002 ఏప్రిల్ 29న జాయింట్ కలెక్టర్ ఆదేశాలు కూడా ఇదే విషయాన్ని నిర్ధారించాయి. ఆ నిర్ణయాన్ని తరువాత హైకోర్టు, సుప్రీంకోర్టు సమర్థించాయి. అయినప్పటికీ ఇప్పటికీ ఆక్రమణలు జరగడం మాకు తీవ్ర ఆందోళన కలిగిస్తోంది."

**800 మందికి పైగా కొనుగోలు - 30 ఏళ్లుగా నివాసం:**

1987లో గ్రామపంచాయతీ ఆమోదం పొందిన గ్రీన్ ఫీల్డ్స్ లేఅవుట్‌లో 1989%-%92 మధ్య 800 మందికి పైగా కొనుగోలు చేశారు. వాసులు సయ్యద్ అక్బర్ నిజాముద్దీన్ (లేట్ సయ్యద్ కుతుబుద్దీన్ హుస్సేన్ వారసుడు) నుండి ప్లాట్లు కొనుగోలు చేసి, పొజెషన్ తీసుకుని ఇళ్లు నిర్మించి నివసిస్తున్నారు. చాలామంది 30 ఏళ్లుగా ఈ కాలనీలో జీవిస్తున్నారు.

"మేమంతా ప్రభుత్వ, బ్యాంకులు, పబ్లిక్ సెక్టార్ సంస్థల్లో పనిచేసి కష్టార్జిత డబ్బుతో ఈ స్థలాలు కొన్నాం. అయినప్పటికీ ఇంకా మాకు హక్కులు లేవని చెప్పడం బాధాకరం" అని గ్రీన్ ఫీల్డ్స్ కాలనీ వాసులు వాపోయారు.

**జీ.ఓ. 166 కింద క్రమబద్ధీకరణకు దరఖాస్తు:**

"ప్రభుత్వం ఈ భూములను ఇప్పటికే ప్రభుత్వ భూములుగా ప్రకటించింది. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీ.ఓ. నంబర్ 166 కింద మేము క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకున్నాం. ఈ ప్రక్రియ పూర్తయి ఉంటే నేడు మేము ఇలాంటి ఇబ్బందులు ఎదుర్కోకపోయేవాళ్లం. అందువల్ల ఇప్పుడు అయినా మా ప్లాట్లను రెవెన్యూ శాఖ ధృవీకరించి సవరణ ఉత్తర్వులు ఇవ్వాలి" అని కాలనీ వాసులు విజ్ఞప్తి చేశారు.

**డిజిటల్ సర్వేలో మళ్లీ వివాదం:**

"ప్రభుత్వం ఇప్పుడు డిజిటల్ సర్వే పేరుతో మళ్లీ సర్వే చేస్తోంది. మా ప్లాట్లు 386 సర్వే నెంబర్‌లో ఉన్నా, కొత్త సర్వే ప్రకారం 385లో చూపిస్తున్నారు. దీనికి మాకేమీ సంబంధం లేదు. ఇంతకుముందు 22వ ప్లాట్‌కి ఇచ్చిన విధంగా సవరణ ఉత్తర్వులు జారీ చేసి మా డాక్యుమెంట్లు సరిచేసుకునే అవకాశం కల్పించాలి" అని వారు కోరారు.

**అక్రమ కంచెలు - అధికారుల సర్వేలో బహిర్గతం:**

సెప్టెంబర్ 12న జిల్లా సర్వే అధికారులు గ్రీన్ ఫీల్డ్స్ బీ వెంచర్ ప్లాట్లను పరిశీలించారు. ఇప్పటికే ఇళ్లు నిర్మించబడినట్లు, వాసులు నివసిస్తున్నట్లు ధృవీకరించారు. అయినప్పటికీ ప్రతివాదులు ఉక్కు కంచెలు వేసి, స్వయంగా బౌండరీ రాళ్లు పెట్టారని వాసులు ఆరోపించారు. దీనికి సంబంధించిన ఫోటోలు కూడా కలెక్టర్‌కు సమర్పించారు.

"హైకోర్టు తీర్పు ఉన్నప్పటికీ ఇంకా ఆక్రమణలు ఆగడం లేదు. జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని అక్రమ కంచెలను తొలగించాలి. సర్వే నం. 385లో ఉన్న మా ప్లాట్లకు సవరణ ఉత్తర్వులు జారీ చేయాలి. మాకు న్యాయం జరిగేలా చూడాలి" అని గ్రీన్ ఫీల్డ్స్ కాలనీ వాసులు విజ్ఞప్తి చేశారు.

**"70 ఏళ్లు దాటాం - ఇకనైనా న్యాయం కావాలి":**

"మేమంతా 70 ఏళ్లు దాటిన వయసులో ఉన్నాం. జీవితాంతం కష్టపడి కొన్న భూములు, ఇళ్లు ఇప్పుడు కూడా వివాదంలో చిక్కుకోవడం చాలా బాధాకరం. మాకు కావలసింది ఒక్కటే - న్యాయం. కలెక్టర్ మా హక్కులను కాపాడాలని కోరుతున్నాం" అని పిటిషనర్లు, గ్రీన్ ఫీల్డ్స్ కాలనీ వాసులు అన్నారు.

ఈ సందర్భంగా విలేఖరులను కలిసిన కార్యక్రమంలో కాలనీ కమిటీ జనరల్ సెక్రటరీ కె.శ్రీనివాస్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ ఎన్.శ్రీనివాస్ రావు, ప్లాట్ ఓనర్లు ప్రకాష్, పి.మోహన్ రావు, ఆర్.విజయ్ కుమార్, కె.విశ్వనాథం, శ్రీకాంత్ రాజ్, శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కార్డన్ సెర్చ్

**● 300 ఇళ్లలో తనిఖీలు - వాహనాలు స్వాధీనం, మత్తు కేసులు నమోదు**

**● "ప్రజల శాంతిభద్రతలే మా లక్ష్యం"- డీసీపీ నంద్యాల కోటిరెడ్డి**




మేడ్చల్ మేజర్ న్యూస్, (సెప్టెంబర్ 18): మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలపై అణచివేత లక్ష్యంగా గురువారం భారీ కార్డన్ సెర్చ్ నిర్వహించారు. సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఆదేశాల మేరకు మేడ్చల్ డీసీపీ నంద్యాల కోటిరెడ్డి పర్యవేక్షణలో, అదనపు డీసీపీ పురుషోత్తం, ఏసీపీ శంకర్ రెడ్డి, సీఐ అద్దాని సత్యనారాయణ ఆధ్వర్యంలో 176 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని 4వ వార్డులోని కిష్టాపూర్ గ్రామంలో మొత్తం 300 ఇళ్లను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ప్రతి ఇంటిని పరిశీలించి నివాసితుల వివరాలు సేకరించారు. సరైన ధృవపత్రాలు లేని 18 ద్విచక్రవాహనాలు, రెండు కార్లు స్వాధీనం చేసుకున్నారు. అదనంగా మూడు లిక్కర్ కేసులు, రెండు గంజాయి కేసులు నమోదు చేశారు.

ఈ సందర్భంగా డీసీపీ నంద్యాల కోటిరెడ్డి మాట్లాడుతూ - "ప్రజల శాంతిభద్రతల కోసం పోలీసులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటారు. అసాంఘిక కార్యకలాపాలపై, పాత నేరస్తుల కదలికలపై నిరంతరం నిఘా కొనసాగుతుంది. స్థానికంగా ఎలాంటి గొడవలకు పోకుండా ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవించాలి" అని సూచించారు.

.నేరాల నివారణ చర్యల్లో భాగంగా ప్రజలు స్వచ్ఛందంగా కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన కోరారు. ఆన్‌లైన్ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బ్యాంక్ ఖాతా వివరాల కోసం వచ్చే కాల్స్, ఈమెయిల్స్‌కు స్పందించవద్దని హెచ్చరించారు. "ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి. సమాచారం ఇచ్చిన వారి పేరు గోప్యంగా ఉంచుతాం" అని డీసీపీ భరోసా ఇచ్చారు.

ఈ కార్డన్ సెర్చ్‌లో 10 మంది సర్కిల్ ఇన్స్పెక్టర్లు, 20 మంది సబ్ ఇన్స్పెక్టర్లు, తెలంగాణ స్టేట్ పోలీస్, ఏఆర్ పోలీస్, ఎస్ఓటి, టాస్క్ ఫోర్స్, ట్రాఫిక్, మహిళా పోలీసులు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

## వీధి వ్యాపారులకు ఫుడ్ సేఫ్టీపై అవగాహన

**● నాణ్యత, పరిశుభ్రత తప్పనిసరి**



**మేడ్చల్ మేజర్ న్యూస్, (సెప్టెంబర్ 18):** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో గురువారం పీఎం స్వానిధి, లోక్ కళ్యాణ్ మేళా మరియు ఎఫ్ఎస్ఎస్ఏఐ ట్రైనింగ్ ఫర్ స్ట్రీట్ ఫుడ్ వెండర్స్ లో భాగంగా వీధి వ్యాపారులకు ఫుడ్ సేఫ్టీపై అవగాహన సదస్సు జరిగింది.

ఈ సందర్భంగా శివాణి మాట్లాడుతూ – "వీధి వ్యాపారులు తప్పనిసరిగా ఆహారంలో పరిశుభ్రతను పాటించాలి. గుర్తింపు పొందిన ముడి సరుకులతోనే వంటకాలు తయారు చేయాలి. నాణ్యత ప్రమాణాలు పాటిస్తేనే వినియోగదారుల విశ్వాసం పెరుగుతుంది" అని తెలిపారు.

స్ట్రీట్ ఫుడ్ వెండర్స్ అందరూ FSSAI సర్టిఫికేట్ కోసం తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని, ఇప్పటికే సర్టిఫికేట్ ఉన్నవారు దానిని రిన్యువల్ చేసుకోవాలని సూచించారు. వ్యాపారులు తయారు చేసే వంటకాల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలన్నారు.

ఈ అవగాహన సదస్సుకు మెప్మా జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ చంద్ర ప్రకాష్, డీఎంసీ అనిల్ కుమార్, టీఎంసీ నరేష్ తో పాటు మున్సిపల్ అధికారులు, ఆర్పీలు, వీధి వ్యాపారులు హాజరయ్యారు.

## పోతాయిపల్లి పాఠశాలలో ఉపాధ్యాయుడు కుమార్‌కు ఘన వీడ్కోలు



షామిర్ పేట,మేజర్ న్యూస్(సెప్టెంబర్,18): తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని పోతాయిపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసిన కుమార్ ప్రమోషన్‌తో బదిలీ కావడంతో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఆర్‌టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, మండల విద్యాధికారి కమలాకర్ హాజరై కుమార్‌ను శాలువాతో సత్కరించారు. జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, కుమార్ విద్యారంగంలో చూపిన నిబద్ధత విద్యార్థులకు, సహచర ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచిందని, ఆయనకు వచ్చిన ప్రమోషన్ గౌరవదాయకమని, కొత్త బాధ్యతల్లో విజయవంతం కావాలని శుభాకాంక్షలు తెలిపారు.

పలువురు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని అభిమాన ఉపాధ్యాయుడికి ఘనంగా వీడ్కోలు పలికారు.

## శామీర్‌పేట్ తహశీల్దార్ యాదగిరి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

**: ఆర్‌టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి**



షామిర్ పేట,మేజర్ న్యూస్: శామీర్‌పేట్ మండల తహశీల్దార్ యాదగిరి రెడ్డి జన్మదినం సందర్భంగా మెడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఆర్‌టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి కలసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, యాదగిరి రెడ్డి ప్రజలకు చేరువగా ఉంటూ పారదర్శకంగా పాలన నడిపిస్తున్నారని, సమస్యలు అర్థం చేసుకుని పరిష్కరించడంలో ముందుంటారని అన్నారు. ప్రభుత్వ విధులను నిబంధనల మేరకు సమర్థవంతంగా నిర్వహిస్తూ నైతిక విలువలకు నిదర్శనంగా నిలుస్తున్నారని, అందరితో హుందాగా ప్రవర్తించే వ్యక్తిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు. మండల అభివృద్ధి, ప్రజల అభ్యున్నతే ఆయన లక్ష్యమని శుభాకాంక్షలు తెలిపారు.

సూర్య
www.suryaa.com

శుక్రవారం
19 సెప్టెంబర్ 2025

# ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్సీ

## నీటి సమస్య పరిష్కారానికి హామీ

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 18): మండల పరిధిలోని వెలిజర్ల గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠ శాలను మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్ రెడ్డి సందర్శించారు. గురువారం వెలిజర్ల గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్సీ గ్రామంలో అనారోగ్యానికి గురైన వారికి స్వయంగా సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందించారు. అనంతరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో తాగు నీటి సమస్య తలెత్తుతుంద ని తెలుసుకున్న ఎమ్మెల్సీ వీలైనంత త్వరగా సమస్య పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన శివాలయంలో గ్రామస్థులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి అశోక్ రెడ్డి, సింగిల్ విండో డైరక్టర్ శివరాజ్ గౌడ్, కేశంపేట మండలం



పాపిరెడ్డిగూడ మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, కాకునూరు మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి, పోమాలపల్లి మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఈశ్వర్ రాజు, నాయకులు నాగిళ్ల వెంకటేశ్, రవీందర్, సంతోష్ నాయక్, రఘు గౌడ్, యాదగిరి, లక్ష్మయ్య, యాదయ్య, మహేష్, వెంకటేశ్, సందీప్, శ్రీశైలం, సత్తిరెడ్డి, యుగందర్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో, వీడియోగ్రాఫర్ల సంక్షేమ సంఘం మండల కార్యవర్గం ఎన్నిక

**కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 18):**

కడ్తాల్ మండల కేంద్రంలో గురువారం ఫోటో, వీడియోగ్రాఫర్ల సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రంగారెడ్డి జిల్లా ఫోటో, వీడియోగ్రాఫర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు శివలింగంగౌడ్, రాష్ట్ర నాయకులు పేరెపల్లి శేఖర్‌గౌడ్‌లు హాజరు కాగా మండలంలోని వివిధ గ్రామాల ఫోటో, వీడియోగ్రాఫర్లు పాల్గొన్నారు. ఈసందర్భంగా కడ్తాల్ మండల ఫోటో, వీడియోగ్రాఫర్ల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోగా అధ్యక్షులుగా చిప్ప కిరణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా నక్కపోతు శివశంకర్, కోశాధికారిగా బొల్లా వెంకటేష్, ఉపాధ్యక్షులుగా కందికంటి ధనుంజయ, ఎం.ఏ నదీమ్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఫోటో, వీడియోగ్రాఫర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర నాయకులు అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం మాజీ అధ్యక్షుడు జాల



శ్రీశైలం, నాయకులు రబ్బానీ, బీష్మాచారి, మహేశ్, శివ, కృష్ణ, తరుణ్, నవీన్, సాయికుమార్, మహేశ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఔషధ వనం ఆరోగ్య ప్రదాయిని

## సీజీఆర్ సంస్థ సభ్యులు వందేమాతరం మాధవరెడ్డి




**రాగిచెట్టును తల్లిగా స్వీకరించిన విద్యార్థులు**

కందుకూరు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 18): ఔషధ వనం ఆరోగ్య ప్రదాయిని అని సీజీఆర్ సంస్థ సభ్యులు వందేమాతరం మాధవరెడ్డి తెలిపారు. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవెల్యూషన్ పర్యావరణ సంస్థ, పాఠశాల విద్యాశాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న యంగ్ ఎర్త్ లీడర్స్ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల ఏర్పాటు చేసిన ఔషధ మొక్కల తోట ఇంకుడు గుంత,కంపోస్ట్ పిట్, కిచెన్‌గార్డెన్ మొక్కలు నాటే ప్రిన్సిపల్ విష్ణుప్రియ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి మాధవరెడ్డి పాల్గొని మాట్లాడుతూ..పాఠశాల ఆవరణలో ఉన్న రాగి చెట్టు,చింతచెట్టును వర్ణిస్తూ తల్లీ వృక్షంగా ప్రకటించి అనతంరం విద్యార్థులను ఉద్దేశించి ప్రకృతి సంపాద న కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు.

వాతావరణ కాలుష్యం కారణంగా భూగ్రహం నివాస యోగ్యంగా లేదని దాని సంరక్షణకు ఎర్త్ లీడర్స్ విద్యార్థి దశ నుండి పర్యావరణ స్పృహకలగి ఉండాలని అందుకు అందుకు తోడుగా ఉంటుందని అన్నారు. పాఠశాలలో పెంచుతున్న ఔషధ వనం భావితరాలకు ఉపయోగపడుతుందని, మారుతున్న కాలానికి అనుగుణంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలు ప్రకృతి, పర్యావరణం ప్రకారం అభివృద్ధి సాధించలేక పోతున్నాయని ఆవేదన చెందారు. కార్యక్రమంలో మెంటర్ గురురాజరెడ్డి, పుష్పలత, ఉపాధ్యాయులు, ఎర్త్ లీడర్స్ మాధవి, హాసిని,తేజస్విని, మధిహా, హనిప్రియ, తరుణ్, అర్చన, విద్యార్థులు, యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాం రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ రజనీకాంత్, రాఘవేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

# బిజెయంసి కార్యాలయంలో సమీక్ష సమావేశం




గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 18)బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం పి. శ్రీధర్ ప్రత్యేక అధికారి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశము లో స్వచ్ఛత హి సేవ 2025 కార్యాచరణ ప్రణాళిక, రుతుపవన అత్యవసర బృందం కార్యచరణ ప్రణాళిక, వివిధ వార్డులలో పారిశుద్ధ్య పనులు నిర్వాహణ, ట్రేడ్ లైసెన్స్, జనన, మరణ ధృవీకరణ పత్రల జారీ, ఎల్‌ఆర్‌ఎస్, భవన నిర్మాణ అనుమతులు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు విడుదల, అక్రమ నిర్మాణల పై చర్యలు, అడ్వర్ టైజ్ మెంట్ పన్నుల వసూలు కోర్టు కేసులు, నూతన సంఘాల ఏర్పాటు, వివిద లక్ష్యాల సాదన, స్ట్రీట్ వెండర్స్ జోన్స్ విధానం, భువన్ జీయో ట్యాగ్గింగ్, ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్స్, ఆన్-అస్సెస్డ్, అండర్ అస్సెస్డ్ పన్ను విధింపు, ఇంజినీరింగ్ విభాగంలో వివిధ వార్డులలో అభివృద్ధి పనుల పురోగతి, నూతన పనులు చేపట్టుట, వీధి దీపాల నిర్వాహణ, రిపైర్స్, వన మహోత్సవం నందు టార్గెట్ ప్రకారము మొక్కలు నాటుట మరియు సంరక్షణ పై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ . బి.శరత్ చంద్ర , ఏఎంసిడి. చంద్రశేఖర్ రెడ్డి, డి ఇ .జి. యాదయ్య , వి. రాజ్ కుమార్ , మేనేజర్ టి. పర్వతాలు , కె.శివకుమార్ , జి. రాకేష్ ,స్వాతి , జి.వెంకట్ రెడ్డి , శ్రీలత , వివిధ సెక్షన్ ల అధికారులు, సుపర్ వైజర్ అధికారులు, సెక్షన్ అసిస్టెంట్లు, వార్డ్ ఆఫిసర్లు, శానిటరీ జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

## "ఏ స్టడీ ఆన్ లెర్నింగ్ మ్యాథమెటిక్స్ ఎట్ సెకండరీ లెవెల్ ఇన్ మహబూబ్ నగర్ డిస్ట్రిక్ట్ ఆఫ్ తెలంగాణ స్టేట్"లో

# పిహెచ్డి పట్టా పొందిన ఏలే కిరణ్ కుమార్

హైదరాబాద్ మేజర్ న్యూస్ :



మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ ఏలే కిరణ్ కుమార్ "ఏ స్టడీ ఆన్ లెర్నింగ్ మ్యాథమెటిక్స్ ఎట్ సెకండరీ లెవెల్ ఇన్ మహబూబ్ నగర్ డిస్ట్రిక్ట్ ఆఫ్ తెలంగాణ స్టేట్" అనే అంశంపై డాక్టర్ పారిపల్లి శంకర్ పర్యవేక్షణలో ఉస్మానియా యూనివర్సిటీలో ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్లో పిహెచ్డి పట్టాను పొందడం జరిగింది. ఇతను అచ్చంపేట ప్రాంతంలో జూనియర్, డిగ్రీ మరియు బీఈడీ కళాశాల ల్లో ప్రిన్సిపల్‌గా పనిచేయడం జరిగింది. 2019లో మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల దేవరకొండలో పీజీటీగా ఉద్యోగం సాధించడం జరిగింది. తిరిగి 2021లో గ్రేడ్ టు ప్రిన్సిపాల్‌గా ఉద్యోగం సాధించి మహాత్మ జ్యోతిబాపూలే చిట్యాలలో పనిచేయడం జరిగింది. 2024లో గ్రేడ్ వన్ ప్రిన్సిపాల్‌గా పదోన్నతి పొంది మహాత్మ జ్యోతిబాపూలే గోషామహల్ కాలేజ్‌కి గ్రేడ్ వన్ ప్రిన్సిపాల్‌గా రావడం జరిగింది. ఈ సందర్భంగా పిహెచ్డి పట్టా పొందిన ఏలే కిరణ్ కుమార్‌ను రెడ్డిమళ్ళ శ్రీశైలం, గోరటి శ్రీను, తెలుగు అద్యాపకులు కెతావత్ భరత్ కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది మరియు పలువురు అభినందించడం జరిగింది.

# టి-20 క్రికెట్‌లో షాద్‌నగర్ యువకుడి ప్రతిభ



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 18): అరుణాచల్ ప్రదేశ్ క్రికెట్ అసోషియేషన్ ఆద్వర్యంలో ఇటీవల అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో నిర్వహించిన అరుణాచల్ టి-20 చాంపియన్‌షిప్ క్రికెట్ పోటీలలో షాద్‌నగర్ యువకుడు ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. ఫరూఖ్‌నగర్ మండలంలోని ఎలికట్ట గ్రామానికి చెందిన ఆర్టిసి డ్రైవర్ బద్దుల కృష్ణయ్య విజయ దంపతుల కుమారుడైన బద్దుల సునీల్ యాదవ్ టవాంగ్ టైటాన్ 2025 టీంకు ఎంపికయ్యాడు. ఈ టీం తరపున అరుణాచల్ టీ-20 చాంపియన్‌షిప్ క్రికెట్ పోటీలలో పాల్గొన్న బద్దుల సునీల్ యాదవ్ 7 లీగ్ మ్యాచ్‌లతో పాటుగా సెమీస్‌లో ప్రతిభ కనబరిచాడు. ఈ నేపథ్యంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన టవాంగ్ టైటాన్ జట్టు ఫైనల్‌కు చేరుకుని తుది పోరులో రన్నరప్‌గా నిలిచింది. ప్రస్తుతం బద్దుల సునీల్ యాదవ్ తెల్లాపూర్‌లోని స్పోర్ట్ అండ్ స్పార్క్ క్రికెట్ అకాడమీలో శిక్షణ తీసుకుంటున్నాడు. ఈ ఏడాది అరుణాచల్ ప్రదేశ్‌లో నిర్వహించనున్న రంజీ మ్యాచ్ ఆడటానికి సిద్ధమవుతున్నట్లు క్రీడాకారుడు సునీల్ తెలిపారు. ఐపిఎల్ మ్యాచ్‌లో ఆడాలన్నదే తన లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.



ఏబీవీపీ నాయకుడు తిక్కల మణికుమార్ తండ్రి కృష్ణ స్వర్గస్తులైనారు. గురువారం మండలంలోని రాచులూరులో నిర్వహించినదశ దినకర్మలో బీజేపీ సీనియర్ నాయకులు,మాజీ సర్పంచ్ సాధ మల్లారెడ్డి పాల్గొని చిత్రపటానికి పుష్పాంజలిఘటించి నివాళ్లు అర్పించారు.

మేజర్‌న్యూస్, కందుకూరు

# చారిత్రాత్మకమైన తెలంగాణ సాయుధ రైతంగా పోరాటాన్ని వక్రీకరించడం సిగ్గుచేటు

## సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య

యాచారం, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 19): యాచారం మండల కేంద్రం లో ని ధర్మన్న గూడా గ్రామంలో సాయుధ రైతంగా పోరాట వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. గ్రామ అమర వీరుల స్థూపం దగ్గర సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి పి రమేష్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య కార్యక్రమం లో ముఖ్య అతిథి గా పాల్గొని మాట్లాడుతూ... నైజం రాజాకార్లు, భూస్వాములు పేద ప్రజలపై,మహిళలపై సాగించిన అరాచకాలు వర్ణనాతీతమని, భూమి, భుక్తి, వెట్టి చాకిరీ విముక్తి వ్యతిరేకంగా బందూకులు చేత పట్టి, ఎర్రజెండా నాయకత్వంలో సాగిన పోరాటం చరిత్ర లికించ బడిన సత్యం అని అన్నారు. ఈ పోరాటం దొడ్డి కొమరయ్య తొలి అమరాత్వం తో మొదలుకొని, చిట్యాల ఐలమ్మ పండించిన ధాన్యన్ని తీసుక పోకుండా రజాకార్ల భూస్వాముల గుండాలను ఎదిరించి, దాన్యాన్ని కాపాడుకున్న గొప్ప ధైర్యశాలి వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో పోరాటం సాగిందని తెలిపారు. 3000 గ్రామాలకు విస్తరించి, లక్షలాది మంది ప్రజలు పెద్ద ఎత్తున పోరాటం చేసి, 4000 మంది కమ్యూని స్టుల బలిదాన ఫలితంగా, భూస్వాములు తోక ముడిచి పారిపోవ డంతో 10 లక్షల ఎకరాల భూములు పంచిన చరిత్ర ఎర్రజండా కమ్యూనిస్టులద న్నారు. తెలంగాణ గ్రామలల్లో గ్రామ స్వరాజ్యులు ఏర్పడ్డాయని,, ఇట్లాంటి



చరిత్ర గల పోరాటాన్ని, ఈ పోరాటం లో ఎలాంటి పాత్ర లేని, చరిత్ర లేని బీజేపీ ఆర్ ఎస్ ఎస్, హిందూ ముస్లింల మధ్య జరిగిన పోరాటంగా చిత్రికరించి మతాల మధ్య గొడవలు సృష్టించి పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తోందని, దీన్ని ప్రజలు, యు వకులు అర్థం చేసుకొని బిజెపి తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాలని, అది అందరి భాధ్యతగా భావించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు ఎం బాల్ రాజ్, మాజీ సర్పంచి ఎం భాష్యయ్య,మాజీ వైస్ ఎంపీపీ ఎం శ్రీమన్నారాయణ, ఎం రాములు, ఎన్ సత్తయ్య, ఎం సత్తయ్య, పి సత్యనారాయణ,రామారావు కోటయ్య, జె హన్మంతు,జి శ్రీశైలం, నవీన్, నందిశ్వర్,రామకృష్ణ, సంజీవ, ఏ యాదయ్య, సత్తయ్య నర్సింహా,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ రంజిత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన: పూలపల్లి రాజేందర్ రెడ్డి



గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 18) మాజీ చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు డా. గడ్డం రంజిత్ రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం ఆయన నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి .ఈ కార్యక్రమ ంలో బిజెఎంసి మాజీ కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్, 16వ వార్డు ఇంచార్జ్ టింకు రెడ్డి, మాజీ ఎంపిటిసి సంతోష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు రాజి రెడ్డి, పి. వెంకట్ రెడ్డి, సంజీవ్ రెడ్డి, లక్ష్మా రెడ్డి, వెంకట్ రెడ్డి, దశరథ్, ఎం.డి.గౌస్, శివ, అనంతరాజు గారు, గంగన్న, నర్సింహా, నరేష్, అభిషేక్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# యాచారం మండలంలో సేవ్ టీచర్స్ సభ్యత్వ నమోదు

యాచారం, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 18): యాచారం మండలంలోని కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సేవ్ టీచర్స్ కార్యక్రమం గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం అధ్యక్షుడు ముచర్ల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ సందర్భంగా యాచారం మండలంలోనిఎం పి యూ పి ఎస్ మంథన్ గౌరెల్లి,ఎం పి పి ఎస్ మాల్, జెడ్ పి హెచ్ ఎస్ మాల్,ఎం పిపిఎస్ మాల్ మార్కెట్,ఎం పి పి ఎస్ నల్లవెల్లి, జెడ్ పిహెచ్ ఎస్ నల్లవెల్లి, ఎం పి యూ పి ఎస్ తక్కళ్లపల్లి, తమ్మలోని గూడ పాఠశాలలో సభ్యత్వం నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బత్తుల మధుకర్ రెడ్డి మాట్లాడుతూ...సేవ్ టీచర్స్ సంఘంపై నమ్మకంతో సంఘ సభ్యులుగా చేరిన సోదర ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు సంఘ పక్షాన కృతజ్ఞతలు .జీఓ 317 ద్వారా జిల్లాలోకి క్యాడర్ స్ట్రెంగ్త్ కు మించి వివిధ జిల్లాల నుండి వచ్చిన వారిని వెనక్కి పంపే వరకు న్యాయం పోరాటంతో పాటు ప్రత్యక్ష పోరాటం చేస్తాము అని హామీ ఇచ్చారు.

రాష్ట్రపతి ఉత్తర్వులు పి ఓ 2018లో పొందుపర్చిన ఉద్యోగుల స్థానికతకు రక్షణ కల్పించే విధంగా న్యాయం పోరాటం చేస్తున్నామని, పదోన్నతులు, బదిలీలల్లో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యాయులకు,నిరుద్యోగులకు జరిగిన అన్యాయాన్ని సరిచేసేవరకు మా పోరాటం కొనసాగిస్తాం అని తెలిపారు. ఉపాధ్యాయుల వృత్తిపరమైన అన్ని ఇతర సమస్యల పట్ల గురుతర బాధ్యతతో పని చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు బత్తుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# టీయూఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ జన్మదినం సందర్బంగా విద్యార్థులకు పుస్తకాల పంపిణి




తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( సెప్టెంబర్ 18) : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా గురువారం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఉద్యమకారుల కమిటీ ఆధ్వర్యంలో హయత్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీయూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జెనిగె విష్ణువర్ధన్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో పోరాడిన ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించడంతో పాటు, నిరుపేద ప్రజల సమస్యలు పరిష్కరించడంలో తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. అందులో భాగంగానే టీయూఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా నిరుపేద విద్యార్థులకు తమకు తోచిన సహాయం చేశామన్నారు. ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రెటరీ కారింగుల నరేందర్ గౌడ్, ఇబ్రహీం పట్నం నియోజకవర్గం అధ్యక్షుడు నక్క జంగయ్య గౌడ్,టీయూఎఫ్ మున్సిపల్ అధ్యక్షుడు అందెకార్ బాబులాల్, పెద్ద అంబర్పేట్ మున్సిపల్ అధ్యక్షుడు జోర్క రాము ముదిరాజ్ ,బోడ నరసింహా, గంగని నాగేష్, బోడ యాదయ్య, రాజు నాయక్,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టిలో మాణిక్యాలు అక్కా, చెల్లెలు

- రోప్ స్కిప్పింగ్‌లో శ్రీబిందు శ్రీసింధులకు జాతీయ అవార్డు...
- బాలికలను సన్మానించిన క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి...

యాచారం, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 18): అండర్ 19 రోప్ స్కిప్పింగ్ లో యాచారం మండలంలోని మంతన్ గౌరెల్లికి చెందిన అక్కా చెల్లెళ్ళు సత్తా చాటారు. నగరంలోని పికెట్ స్కూల్ లో జరిగిన 54వ జాతీయ స్థాయి క్రీడాల్లో భాగంగా, 25 రాష్ట్రాల క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో శ్రీబిందు, శ్రీసింధులు జాతీయ స్థాయి అవార్డు సాధించారు.

ఈ సందర్భంగా వారిని తెలంగాణ రాష్ట్ర క్రీడశాఖమంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డిలు సన్మానించారు. మునుముందు కూడా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సత్తాచాటాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పలువురు యాచారం మండల నాయకులు, విద్యాధికులు మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత వాతావరణం లో పెరిగి, ఎంతో కష్ట పడి ఉన్నత స్థానానికి వచ్చి, తన కూతుర్లకు కార్పొరేట్ విద్యను అందిస్తూ వారి భవిష్యత్ కు పూల బాట వేస్తున్న బిందు, సింధు తల్లిదండ్రులు జ్యోతి, జైపాల్ నాయక్ ను అభినందనలతో కొనియాడారు. తల్లిదండ్రులకు బిందు, సింధులు ఇలానే మరెన్నో అద్భుతాలు సృష్టించి పేరు తీసుకు రావాలని, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణ రెడ్డి, బలరాం రెడ్డి, శరత్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## మిఠాయి దుకాణంపై మున్సిపల్ అధికారుల కొరడా..

- ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి...
- మున్సిపల్ కమిషనర్ యోగేష్...



శంకర్పల్లి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 18)...... ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ యోగేష్ అన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోటల్లు, మిఠాయి దుకాణాలు, టిఫిన్ సెంటర్లు, బేకరీ, రెస్టారెంట్లలో నాణ్యత లేకుండా, పరిశుభ్రం పాటించని వాటిపై చర్యలు తప్పవని అన్నారు. గురువారం రోజున రామంతపురం చౌరస్తాలో గల బాలాజీ మిఠాయి దుకాణంలో మున్సిపల్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. వంటగది మరియు పరిసరాలు పరిశుభ్రం లేకుండా ఇష్టానుసారం నిర్వహిస్తుండడంతో దుకాణ యజమానికి రూపాయలు 5000 జరిమానా విధించారు. పరిశుభ్రం లేకుండా ఎవరైనా సరే తినుబండారాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు ఆనంద్, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పీటీసీఎస్ఓ కేసులో నిందితుడికి 5 ఏళ్ల జైలుశిక్ష

"రాచకొండ కమిషనరేట్..మీర్‌పేట్ పోలీస్ కేసులో తీర్పు"



బాలాపూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 18): రంగారెడ్డి జిల్లా ఎల్.బి.నగర్‌లోని ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టులో పోక్సో కేసుకు సంబంధించి ఒక నిందితుడికి 5 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 10,000 జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు వెలువరించింది. అలాగే బాధిత బాలికకు రూ. 1 లక్ష పరిహారం కూడా మంజూరు చేసింది. వివరాల్లోకి వెళ్తే...2019 జూలై 11వ తేదీ సాయంత్రం 7 గంటల సమయంలో, మీర్‌పేట్‌లోని దివ్య స్టేషనరీ షాప్లో జరిగిన ఈ ఘటనలో 8 సంవత్సరాల బాలికపై దుకాణ యజమాని గోవింద ఓం ప్రకాష్ శుక్ల(44) అనుచిత ప్రవర్తనకు పాల్పడ్డాడు. బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్లో Cr.No.483/2019 కింద 354 ఐపీసీ, సెక్షన్ 8 పోక్సో చట్టం, SC/ST ( పి ఓ ఎ ) చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ కేసును మొదట ఎస్.ఐ. యాదయ్య నమోదు చేసి, అనంతరం వనస్థలిపురం డివిజన్ ఏసీపీ సి.గాంధీ నారాయణ దర్యాప్తు చేపట్టారు. అనంతరం బదిలీల కారణంగా ఏసీపీ జయరామ్ దర్యాప్తును కొనసాగించి, పూర్తి సాక్ష్యాధారాలతో 2020 జనవరి 23న కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. దీంతో కోర్టు విచారణ జరిపి, నిందితుడు గోవింద్ దోషి అని తేల్చి 17-09-2025న తీర్పు వెలువరించింది.